# ప్రజా తపన

prajathapana.com

*News that matters*




సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానంగా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 135 బుధవారం 12 జులై 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-




## తెలుగు రాష్ట్రాలపై నైరుతి ప్రభావం

**రానున్నమూడు3 రోజుల్లో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం..**

**హైదరాబాద్**

నైరుతి రుతుపవనాలు తెలుగు రాష్ట్రాలపై ప్రభావం చూపనున్నాయి. ఆంధ్రప్రదేశ్లో రానున్న మూడు రోజుల్లో పలు ప్రాంతాల్లో భారీ నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది అమరావతి వాతావరణ కేంద్రం. నైరుతి బంగాళాఖాతం, ఉత్తర తమిళనాడు తీర ప్రాంతాల్లో విస్తరించిన ఉన్న ఉపరితల ఆవర్తనం కారణంగా వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు చెప్పింది వాతావరణ శాఖ. దీంతో ఏపీ యానాం, ఉత్తరకోస్తాలో ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉందన్నారు. ఈ నెల 12, 13 తేదీల్లో ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్

02

# ఢిల్లీలో మారుతున్న పరిణామాలు !

## కేబినెట్ మార్పుచేర్పులు

**,న్యూఢిల్లీ:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఫ్రాన్స్ పర్యటన కంటే ముందే మంత్రి వర్గాన్ని పునర్ వ్యవస్థీకరించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే కేబినెట్ మార్పు చేర్పులపై ప్రధాని మోదీ పూర్తి స్థాయి కసరత్తు చేశారని చెబుతున్నారు. తెలంగాణ, రాజస్థాన్‌లకు కేంద్ర మంత్రులను చీఫ్‌లుగా ప్రకటించారు . అలాగే కొంత మంది సీనియర్లను పార్టీ పనుల కోసం రాజీనామా చేయించనున్నారు. ఈ క్రమంలో గత వారం నుండి దేశ వ్యాప్తంగా కేంద్ర కాబినెట్ లో కీలక మార్పులు జరుగుతాయని వార్తలు వస్తూనే ఉన్నాయి. ఇప్పుడు సమయం దగ్గర పడిందని.. ఒకటి రెండు రోజుల్లో ముహూర్తం ఉండబోతోందని చెబుతున్నారు. బీజేపీ హై కమాండ్ రెండు సార్లు అత్యున్నత మీటింగ్ నిర్వహించింది. అయినప్పటికి బీజేపీ ఈ కెబినెట్ మార్పులపై ఎటువంటి ప్రకటన చేయలేదు. అనూహ్యమైన మార్పులు చేయడానికి సిద్ధం కావడం వల్లనే ఆలస్యం అవుతోందని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. హై కమాండ్ నుండి వినిపిస్తున్న ప్రకారం మొత్తం 22 మంది కేంద్ర మంత్రులపై వేస్తూ వేయడానికి మోదీ ప్రభుత్వం సిద్ధమైంది. ఇక ఇటీవల కిషన్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా మార్చడం వలన ఆయనను ఎవరితో భర్తీ చేస్తారు ? తెలుగు రాష్ట్రాల నుండి ఎవరిని తీసుకుంటారు అన్నది ఆసక్తికరంగా మారింది.రెండు రోజుల క్రితం ఢిల్లీ వేదికగా కెబినెట్ మీటింగ్ జరిగిన విషయం తెలిసిందే. ఈ మీటింగ్ లో దేశవ్యాప్తంగా కొన్ని



02

# ఆన్‌లైన్ గేమింగ్‌పై 28% పన్ను.

**,న్యూఢిల్లీ:**

ఆన్‌లైన్ గేమింగ్, క్యాసినో, గుర్రపు పందేలపై ఎట్టకేలకు నిర్ణయం వెలువడింది. బెట్టింగ్ మొత్తంపై 28 శాతం జీఎస్టీ విధించాలని జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయించింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో మంగళవారం జరిగిన 50వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఆయా రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల ఆర్థిక మంత్రులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశం అనంతరం జీఎస్టీ కౌన్సిల్‌లో తీసుకున్న



నిర్ణయాలను నిర్మలా సీతారామన్ మీడియాకు వెల్లడించారు.

ఆన్‌లైన్ గేమింగ్‌పై తొలుత ముఖ విలువ మీద పన్ను వేయాలా? గేమింగ్

02

# అప్పులు చేయడంలో ఏపీ ప్రభుత్వం రికార్డ్


**అమరావతి జూలై 11**

అప్పులు చేయడంలో ఏపీ ప్రభుత్వం రికార్డ్ సృష్టిస్తోంది. కేవలం 90 రోజుల్లోనే దాదాపు రూ.27 వేల 500 కోట్లు అప్పు చేసి ఏపీ రికార్డుకెక్కింది. తాజాగా మరో రెండు వేల కోట్లను ఏపీ సర్కార్ అప్పుగా తీసుకొచ్చింది. మంగళవారం రిజర్వ్ బ్యాంక్ వద్ద సెక్యూరిటీ బాండ్లను వేలం వేసిన సర్కార్.. రెండు వేల కోట్లను అప్పుగా తీసుకుంది. వెయ్యి కోట్లు 18 సంవత్సరాలకు 7.43 శాతం వడ్డీ, మరో వెయ్యి కోట్లు 19 సంవత్సరాలకు 7.43 శాతం వడ్డీకి ఏపీ ప్రభుత్వం రిజర్వ్ బ్యాంక్ వద్ద రుణం పొందింది. ఈ రెండు వేల




02

## శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



**తిరుమల**

శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమాన్ని టిటిడి శాస్త్రోక్తంగా నిర్వహించింది. ఈ నెల

02

# ఉత్తరాదిని కుదిపేస్తున్న భారీ వర్షాలు

**ఉత్తరాది రాష్ట్రాల్లో బీభత్సం సృష్టిస్తున్న వరుణుడు**

**40 మంది మృతి.. రూ.3,000 కోట్ల మేర నష్టం**

**హిమాచల్‌ప్రదేశ్ జూలై 11**

ఉత్తరాది రాష్ట్రాల్లో వరుణుడు బీభత్సం సృష్టిస్తున్నాడు. ఢిల్లీ సహా హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్ముకశ్మీర్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లో కుండపోతగా వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్ భారీ వర్షాలకు అతలాకుతలమైంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుంభవృష్టికి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. గత మూడు రోజులుగా కురుస్తున్న వానల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 30 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ రాష్ట్ర రాజధాని



సిమ్లా లో అత్యధికంగా 11 మంది మరణించారు. మృతి చెందిన 30 మందిలో ఇప్పటి వరకు 29 మందిని గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. మరోవైపు భారీ వర్షం కారణంగా సంభవించిన వరదలకు సుమారు రూ.3,000 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. వర్షాల కారణంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడుతున్నాయి. దీంతో చందర్తాల్, పాగల్ నల్లా, లాహౌల్, స్పితి సహా పలు ప్రాంతాల్లో సుమారు 500 మంది పర్యాటకులు చిక్కుకుపోయారు. ఇక ఉనా

02



## ఏవోబిలో మావోయిస్టుల డంప్ స్వాధీనం

**విశాఖపట్నం:**

ఏ ఓ బి లోని గంపకొండఅటవీ ప్రాంతంలో మావోయిస్టు దాచి ఉంచిన డంపును మంగళవారం గుర్తించిన పోలీసులు మావోయిస్టుల కోసం కలిమెలా పోలీస్ స్టేషన్ పరిధిలోని బొడిగట్ట పంచాయతీ మరిగట్ట వద్ద గాలింపులు నిర్వహించిన బీఎస్ఎఫ్ దళాలు భారీ డంపు స్వాధీనం చేసుకున్నాయి.

ఈ డంపులో ఎలక్ట్రిక్ డిటోనేటర్లు 25, సేఫ్టీ ఫ్యూజ్ నాలుగు బండిల్స్, 108 జిలేటెన్ స్టిక్స్, 20 హ్యాండ్ గ్రెనేడ్లు

02

# యువగళం కు ప్రజలు నీరాజనం..

## యువ గళం పాదయాత్ర చరిత్ర పుటల్లో నిలిచిపోతుంది-టిడిపి సీనియర్ నేత పిజెఆర్

**అనంతపురం తపోవనం ( ప్రజా తపన )జూలై 11**



ప్రజల కోసం యువత కోసం యువగళం పాదయాత్ర నిర్వహించిన నారా లోకేష్ పాదయాత్ర మంగళవారం జులై 11న ప్రజల ఆశీర్వాదాలు తో 2000 కిలోమీటర్లు మైలురాయి పూర్తి చేసుకుందని గుంతకల్ నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పీజేఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పెరుమాళ్ళ జీవానంద రెడ్డి పేర్కొన్నారు. అనంతపురం ఆయన క్యాంపు కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాక్షస పాలన పోయి రాష్ట్ర అభివృద్ధి పాలన రావాలని ప్రజల కోసం యువత కోసం యువగళం పాదయాత్ర నారా చంద్రబాబునాయుడు కుమారుడు నారా లోకేష్ నిర్వహించిన పాదయాత్ర ఈరోజుటితో 2000 కిలోమీటర్లు పూర్తి చేస్తుందన్నారు. ప్రజా సమస్యలను వెలికితీస్తూ కులాలు మతాల మధ్య అనుసంధానాన్ని పెంచుతూ రాష్ట్ర భవిష్యత్తుపై ప్రజలకు భరోసాను ఇస్తూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ముందుకు కొనసాగుతుందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం యువగళం పాదయాత్ర చేస్తుంటే వైసీపీ నాయకులు లోకేష్ నడవగలడా అంటూ హేళన ఎగతాళి చేశారని అయితే లోకేష్ యువగళం పాదయాత్ర దిగ్విజయంగా 2000 కిలోమీటర్లు పూర్తి చేసుకుని ముందుకు సాగిపోతుందన్నారు యువగళం పాదయాత్ర చరిత్ర పుటల్లో నిలిచిపోతుందన్నారు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారని ఏపీకి 40 వేల పరిశ్రమలు తెచ్చి ఆరు లక్షల మందికి ఉద్యోగాలు కల్పించారని గుర్తు చేశారు. జగన్ రెడ్డి కరెంటు చార్జీలు 9సార్లు ఆర్టీసీ చార్జీలు మూడుసార్లు పెంచారన్నారు నిత్యవసర సరుకులు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. ఏపీ.. రైతు ఆత్మహత్యలలో రెండవ స్థానం కవులు రైతు ఆత్మహత్యలలో మూడవ స్థానం ఉందన్నారు. రైతుల పేరు పెట్టుకున్న వైసీపీ ప్రభుత్వం ఇన్ని ఆత్మహత్యలు చేసుకుంటుంటే ఏమి చేస్తున్నారన్నారు. రైతులకు తగిన న్యాయం వైసిపి ప్రభుత్వం చేయలేదన్నారు. యువతకు ఉద్యోగాలు ఇస్తామని ఉన్నత చదువులు చదువుకున్న వారికి వాలంటీర్ ఉద్యోగాలు ఇచ్చి అతి తక్కువ జీతాలు ఇస్తూ వారి చేత సరుకులు పంపిణీ చేపిస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. యువగళం పాదయాత్రలో యువతకు ఇచ్చిన హామీలు యువగళం నీది కింద నిరుద్యోగులకు ప్రతినెల 3000 భృతి.. పరిశ్రమల ఏర్పాటు ద్వారా 20 లక్షల ఉద్యోగాలు కల్పన... ఏటా జనవరి లో జాబ్ క్యాలెండర్ పోస్టుల భర్తీ..ధ ప్రతి ఏటా డి.ఎస్.పి నిర్వహణ.. కేజీ టు పీజీ ఉచిత బస్సు పాసు సౌకర్యం.. జాబ్ మేళాలు నిర్వహించి ప్రైవేట్ ఉద్యోగాలు.. యువతకు ప్రత్యేక మ్యానిఫెస్టో.. జీవో నెంబర్ 77 రద్దు పాత పి రియంబర్స్మెంట్ విధానం.. ఓ టి ఎస్ ద్వారా విద్యార్థులకు సర్టిఫికెట్ల అందజేత.. చంద్రన్న బీమా 10 లక్షలకు పెంపు.. పరిశ్రమలు రప్పించి యువతకు ఉద్యోగాలు.. స్వయం ఉపాధి కోసం నియోజకవర్గస్థాయిలో ట్రైనింగ్ సెంటర్ల ఏర్పాటు సబ్సిడీ రుణాల అందజేత.. మైనారిటీ బాలికలకు ప్రత్యేక కళాశాలలు ఇలా ఇంకా ఎన్నో హామీలు ఏపీ అభివృద్ధి చేయాలంటే అందరూ కలిసి నారా చంద్రబాబునాయుడు ను ముఖ్యమంత్రి చేసుకోవాలని పెరుమాళ్ళ జీవానంద రెడ్డి తెలిపారు.

# అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

**మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస గోపాలకృష్ణ ,అమరావతి**



అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలని.. ఎవరూ ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండానే ప్రభుత్వ సేవలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వినూత్న కార్యక్రమాలును ప్రవేశపెట్టి, విజయవంతంగా అమలుచేస్తున్నారని రాష్ట్ర బీసీ సంక్షేమ, సమాచార, పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ వెల్లడించారు. మంగళవారం మంత్రి వేణుగోపాలకృష్ణ.. కాజులూరు మండలం, జగన్నాథగిరి గ్రామంలో గ్రామసచివాలయం పరిధిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి హాజరయ్యారు. గ్రామ సచివాలయం పరిధిలో ఇంటింటా సర్వే చేసి తీసుకున్న దరఖాస్తులను జగనన్న సురక్ష శిబిరంలో పరిష్కరిస్తున్న విధానాన్ని మంత్రి వేణుగోపాలకృష్ణ పరిశీలించారు. ఈ జగనన్న సురక్ష శిబిరంలో మొత్తం 370 మందికి కుల, ఆదాయ, ఇతర ధ్రువీకరణ పత్రాలు; ప?రభుత్వ సేవలు అందించడం జరిగింది. మంత్రి వేణుగోపాలకృష్ణ స్వయంగా కొందరికి కుల, ఆదాయ ధ్రువీకరణపత్రాలను అందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జనన, మరణ, కుల, ఆదాయ, కుటుంబ, వివాహ ధ్రువీకరణ పత్రాలు, మ్యుటేషన్లు, ఆధార్‌కు ఫోన్ నెంబరు అనుసంధానం, సీసీఆర్‌సీ కార్డులు, కొత్త రేషన్‌కార్డు లేదా రేషన్‌కార్డు విభజన, కుటుంబ వివరాల్లో మార్పులు వంటి 11 రకాల సేవలను ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. అదే విధంగా వివిధ పథకాలకు సంబంధించి ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే గుర్తించి వారికి కూడా ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు. కులం, మతం, వర్గం, పార్టీలతో సంబంధం లేకుండా నూటికి నూరు శాతం సంతృప్తి స్థాయిలో అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలుచేస్తున్నట్లు మంత్రి వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. వై.ఎస్.ఆర్. పెన్షన్ కానుక, జగనన్న అమ్మ ఒడి, వై.ఎస్.ఆర్.నేతన్న నేస్తం, వైఎస్సార్ కాపునేస్తం తదితర పథకాల ద్వారా జగన్నథగిరి గ్రామ లబ్ధిదారులకు జరుగుతున్న లబ్ధి వివరాలను మంత్రి వేణుగోపాలకృష్ణ వివరించారు.

# ఉచిత విద్యుత్ ఆలోచన కాంగ్రెస్ పార్టీదే

**జగిత్యాల**



ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ అందించింది కాంగ్రెస్ పార్టీ అని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి తెలిపారు.రైతు బంధు, ఉచిత విధ్యుత్ పై కాంగ్రెస్ పార్టీ విధానాన్ని ఎన్ఆర్ఐలతో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చిట్ చాట్ లో మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఉచిత విద్యుత్ ఏ మేరకు అవసరమో వివరిస్తే దాన్ని బీఆర్ఎస్ నాయకులు వక్రీకరించారని మాజీ మంత్రి, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి మండిపడ్డారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మంగళవారం ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను బీఆర్ఎస్ నాయకులు వక్రీకరించడాన్ని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తప్పుబట్టారు.ఉచిత విద్యుత్ ఆలోచన కాంగ్రెస్ పార్టీదని స్పష్టం చేశారు.రైతుల ఆర్థిక భారం పడకుండా ఆదుకోవాలని సంకల్పంతో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా ప్రారంభించామని,దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర రెడ్డిసీఎంగా మొట్ట మొదటి సంతకం ఉచిత విద్యుత్ ఫైలు పై చేశారనీ గుర్తు చేశారు.ఉచిత విద్యుత్ ఇస్తే బట్టలు ఆరేసుకోవాలని ఎద్దేవా చేసిన నాయకుల చెంప చెల్లుమానేలా వైఎస్ చేసి చూపెట్టాడని తెలిపారు.పదేళ్లపాటు రెండు దశల్లో9 గంటల నాణ్యమైన విద్యుత్ అందించామని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ట్రాన్స్ఫార్మర్ వారీగా ఏ మేరకు 24 గంటలు విద్యుత్ సరఫరా చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతే రైతులు రొడ్డేక్కితేగానీ రిపేర్ చేయలేదనీ గుర్తు చేశారు.తాను శాసన సభలో మాట్లాడి జగిత్యాలకు ప్రత్యేకంగా200 ట్రాన్సఫార్మర్లు తెప్పించామని జీవన్ రెడ్డి వివరించారు.కాంగ్రెస్ పాలనలోపండించిన పంటను కల్లంకాడ తప్పా,తాలు లేకుండా కొనుగోలు చేశామని,ఏక మొత్తంలో రైతులకు రుణ మాఫీ చేశామని,ఎన్నికల్లో వాగ్దానం చేయకపోయినా రైతుల విద్యుత్ బకాయిలు మాఫీ చేశామని ఆయన గుర్తు చేశారు.బీఆర్ఎస్ పాలనలో క్వింటాల్ కు 5 కిలోల కోతతో ప్రతి రైతు ఎకరానికి రెండు వేలు రైతులు నష్టపోయారని, రైతుబందు నెపంతో ఉమ్మడి రాష్ట్రంలోనీ విత్తన రాయితీ, వడ్డీ రాయితీ, వ్యవసాయ పరికరాలపై రాయితీ నిలిపి వేసిన ఘనత బీఆర్ఎస్ కే దక్కుతుందని జీవన్ రెడ్డి ఎద్దేవా చేశారు.రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వక్రరీకరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.వరంగల్ డిక్లరేషన్ లో పేర్కొన్నట్లు రైతు బంధు పటిష్టంగా అమలు చేస్తామని చెప్పారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 2400 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు.ఉమ్మడి రాష్ట్రంలోని అన్ని రకాల రాయితీలను పునరుద్ధరిస్తామని,వరికి మద్దతు ధరకు అనుగుణంగా అదనంగా రు.500 కల్పిస్తామని అన్నారు.రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు వక్రీకరించి, నిరసనలు చేస్తారా అని బీఆర్ఎస్ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.రుణ మాఫీ చేయనందుకు, వడ్డీ రాయితీ నిలిపి వేసినందుకు ధర్నాలు చేయమంటారా అని బీఆర్ఎస్ నాయకుల తీరుపై చురకాలంటించారు.24 గంటలు నాణ్యమైన విద్యుత్ కల్పించడం కాంగ్రెస్ బాధ్యతగా తీసుకుంటుందన్నారు. విద్యుత్ యూనిట్ కు రు.4 ఉంటే, యూనిట్ కు రు.16చొప్పున కొనుగోలు చేస్తూ రాష్ట్ర ప్రజల పై భారం వేస్తున్నారని జీవన్ రెడ్డి మండిపడ్డారు.రాష్ట్ర విభజన చట్టంలో 4వేల మెగా వాట్లా విద్యుత్ ఉత్పత్తికి కేంద్రం అనుమతి ఇస్తే, పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి సాధించలేని సీఎంకు మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు.బీఆర్ఎస్ పార్టీ వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకు అవాకులు చెవాకులు మాట్లాడితే ప్రజలు హర్షించరని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు.

# ఢిల్లీలో మారుతున్న పరిణామాలు !

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రాలలో బీజేపీ బాధ్యతలను అప్పగించిన నాయకుల విషయంలో కీలక మార్పులు గురించి చర్చ జరిగింది. మంత్రివర్గంలో భారీగా మార్పులు జరగబోతున్నాయనే ఊహాగానాల నడుమ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ సోమవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ను రాష్ట్రపతి భవన్‌లో కలిశారు. ఈ వారంలోనే మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించబోతున్నట్లు వార్తలు వస్తున్న తరుణంలో వీరిద్దరి భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఇటీవల కొందరు మంత్రులతో సమావేశాలు జరిపిన సంగతి తెలిసిందే. నడ్డాతో నిర్మల కూడా సమావేశమయ్యారు. ఆమెను మంత్రి పదవి నుంచి తొలగిస్తారనే ప్రచారం జరుగుతోంది. ఈ నెల 20 నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయి. రానున్న లోక్‌సభ ఎన్నికల కోసం బీజేపీ కూడా సమాయత్తమవుతోంది. పాత మిత్రులను దగ్గరకు తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఎన్డీయే నుంచి విడిపోయిన పార్టీలను కూడా ఆకర్షించాలని ప్రయత్నిస్తోంది. ఈ నెల 18న ఎన్డీయే సమావేశానికి హాజరుకావాలని వివిధ పార్టీలను ఆహ్వానించింది. మోదీ ఈ నెల 13, 14 తేదీల్లో ఫ్రాన్స్‌లో పర్యటిస్తారు. పారిస్‌లో ఈ నెల 14న జరిగే బాస్టిల్లే డే పెరేడ్‌లో గౌరవ అతిథిగా పాల్గొంటారు.

# తెలుగు రాష్ట్రాలపై నైరుతి ప్రభావం

(మొదటిపేజీ తరువాయి)

బీఆర్ అంబేద్కర్ చెప్పారు.
తెలంగాణలో రానున్న మూడు రోజులు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని చెప్పింది హైదరాబాద్ వాతావరణ శాఖ. ఈ రోజు నుంచి రానున్న మూడు రోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ నేపథ్యంలో రేపు, ఎల్లుండి జాగ్రత్తగా ఉండాలని.. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇక హైదరాబాద్ నగరంలో రాత్రి పూట తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురుస్తుందని చెప్పింది.

# ఆన్‌లైన్ గేమింగ్‌పై 28% పన్ను.

(మొదటిపేజీ తరువాయి)

ఆదాయంపై పన్ను వేయాలా? ప్లాట్‌ఫామ్ ఫీజు మీద మాత్రమే పన్నువేయాలా? అనేది మంత్రుల బృందం చర్చించింది. అయితే, మొత్తం విలువ మీద పన్ను విధించాలని కౌన్సిల్ నిర్ణయించినట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. నైపుణ్యానికి సంబంధించిన ఆటైనా, డబ్బుల పందెంతో ఆడే ఆటైనా ఆన్‌లైన్ గేమ్‌లకు 28 శాతం జీఎస్టీ వర్తిస్తుందని పేర్కొన్నారు. అలాగే, క్యాన్సర్ ఔషధం దినుటక్సిమాబ్ (కార్జిబా)తో పాటు అరుదైన వ్యాధులతో బాధపడే రోగులు దిగుమతి చేసుకునే ఆహారంపై జీఎస్టీ మినహాయించాలని కౌన్సిల్ నిర్ణయించిందని నిర్మలా సీతారామన్ తెలిపారు. ప్రైవేటు కంపెనీల ఉపగ్రహ ప్రయోగ సేవలనూ జీఎస్టీ నుంచి మినహాయిస్తున్నట్లు తెలిపారు.

# అప్పులు చేయడంలో ఏపీ ప్రభుత్వం రికార్డ్

(మొదటిపేజీ తరువాయి)

కోట్లతో నేటికి రూ.27 వేల 500 కోట్లు ఈ ఏడాది ఎఫ్ఆర్‌బీఎంలో ఏపీ తీసుకొచ్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఎఫ్ఆర్‌బీఎంలో ఇక మిగిలింది రూ. 3 వేల కోట్లు మాత్రమే. ఇప్పటికే విద్యుత్ సంస్కరణలు వేగంగా అమలు చేస్తున్నందుకు ఏపీ సర్కార్‌కు మరో 9 వేల కోట్లు రుణం తీసుకునేందుకు కేంద్రం అనుమతి ఇచ్చింది.

# ఏవోబిలో మావోయిస్టుల డంప్ స్వాధీనం

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నాయి. మావోయిస్టుల సింథటిక్ బెల్టు 20, మావోయిస్టుల ర్యాంక్ ని సూచించే నక్షత్రాలు తొమ్మిది జతలు, విజిల్స్ 9 జతలు, కాస్ట్ ఐరన్ హ్యాండ్ ప్రస్ మిషన్ ఉన్నాయి

# ఉత్తరాదిని కుదిపేస్తున్న భారీ వర్షాలు

(మొదటిపేజీ తరువాయి)

జిల్లాలోని మురికివాడను వరదలు ముంచెత్తాయి. అందులో చిక్కుకుపోయిన 515 మంది కార్మికులను నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సురక్షితంగా రక్షించారు.మరోవైపు రాష్ట్రంలోని తాజా పరిస్థితుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని హిమాచల్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖ్ ప్రజలకు సూచించారు. ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్, నీటి సరఫరాను పునరుద్ధరించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. వరదల కారణంగా చిక్కుకుపోయిన పర్యాటకులు సురక్షితంగా ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో పరిస్థితి అదుపులోనే ఉందని.. ప్రతి జిల్లాలోనూ మంత్రులు ఉంటూ అక్కడి పరిస్థితిని పరిశీలిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం వరద ప్రభావిత ప్రాంతాల్లో సమాయక చర్యలు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు.'రాష్ట్రంలో ఇప్పటి వరకు రోడ్డు ప్రమాదాలు వంటి కారణాల వల్ల 20 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదల కారణంగా ప్రాణనష్టం అంత ఎక్కువగా లేదు. ప్రధాన రహదారులు, లింక్ రోడ్లతో సహా 1,300 రోడ్లు దెబ్బతిన్నాయి. రాబోయే రెండు రోజులు అలర్ట్ గా ఉండాలి' అని రాష్ట్ర రెవెన్యూ మంత్రి జగత్ సింగ్ నేగి అన్నారు.

# శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

(మొదటిపేజీ తరువాయి)

17న శ్రీవారి ఆలయంలో ఆణివార ఆస్థానం సందర్భంగా ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని చేపట్టింది. ఉదయం 6 నుంచి 11 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించింది. టిటిడి ఇఓ ధర్మారెడ్డి తోపాటు జీయ్యర్లు, పాలక మండలి సభ్యులు టిటిడి అధికారులు, అర్చకులు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనంలో పాల్గొన్నారు.
శ్రీవారి ఆలయ గర్భగుడిని శుద్ధి చేసి సుగంధ పరిమళాలతో తయారుచేసిన లేపనంతో ఆలయ గోడలను శుభ్రం చేసి శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. ప్రతి ఏటా ఆణివార ఆస్థానం కు ముందు వచ్చే మంగళవారం రోజు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం పేరుతో ఆలయ శుద్ధి కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీ గా వస్తోంది. కొత్త వస్త్రంతో స్వామివారిని పూర్తిగా కప్పి వేసి గర్భగుడిని, పూజా సామాగ్రిని సుగంధ ద్రవ్యాల లేపనంతో శుద్ధి చేశారు. నిన్న రాత్రే తయారు చేసుకున్న పవిత్ర పరిమళ మిశ్రమంతో అభిషేకించడం వల్ల ఆలయ గోడలకు క్రిమి కీటకాలు వల్ల ఎలాంటి ఇబ్బంది ఉండదని, వేల సంవత్సరాల ఆచారమని టీటీడీ భావిస్తోంది.
ఇందులో భాగంగానే ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తోంది. ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని చేపట్టింది. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తరువాత భక్తులను దర్శనానికి అనుతించింది.

# కడప ఎంపీగా బరిలోకి దుష్యంత్

**కడప, జూలై 11 :**

కడప లోక్‌సభ నియోజకవర్గంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఫోకస్ పెట్టారా?, దీపం ఉండగానే ఇల్లు సర్దుకోవాలి అన్నట్లు ఎంపీ అవినాశ్ రెడ్డి రాజకీయ భవితవ్యంపై గందరగోళం నెలకొన్న నేపథ్యంలో మరో అభ్యర్థి వేటలో పడ్డారా?, ఎంపీ అభ్యర్థిగా అవినాశ్ రెడ్డి పోటీ చేయలేని పరిస్థితి వస్తే కొత్త అభ్యర్థిని బరిలోకి దించుతారా?, ఈసారి వైఎస్ ఫ్యామిలీ నుంచే అభ్యర్థి బరిలో ఉంటారా?, లేక వేరొకరిని ప్రత్యామ్నాయంగా నిలబెడతారా? ఇవే ప్రశ్నలు వైఎస్ఆర్ కడప జిల్లాలో ప్రతీ ఒక్కరి మదిలో కదులుతున్నాయి. ప్రస్తుత ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో నిందితుడిగా ఉన్నారు. అంతేకాదు వైఎస్ అవినాశ్ రెడ్డి అరెస్ట్ అవుతారు..? జైలుకెళ్తారనే ప్రచారం జరుగుతుంది.అటు వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు సీఎం వైఎస్ జగన్‌కు విషమ పరీక్షగా మారింది. ఎంపీ అవినాశ్ రెడ్డి ఈ కేసులో ఇబ్బందులు ఎదుర్కొంటే పార్టీకి తీరని నష్టం వాటిల్లే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో వ్యక్తుల కంటే పార్టీయే ముఖ్యమని పదేపదే చెప్పుకొచ్చే వైఎస్ జగన్ అవసరమైతే కొత్త అభ్యర్థిని కడప లోక్‌సభ అభ్యర్థిగా బరిలోకి దించుతారని తెలుస్తోంది. ఇంతకీ ఆ కొత్త అభ్యర్థి ఎవరు?. వైసీపీకి ఆ నేతకు ఉన్న సంబంధం ఏంటి? వైఎస్ఆర్ కుటుంబానికి కంచుకోటగా ఉన్న కడప లోక్‌సభ సెగ్మెంట్ వైసీపీలో ఎవరిని వరించబోతోంది.ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కడప జిల్లా వైసీపీలో రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ముఖ్యంగా వైఎస్ కుటుంబంలో రాజకీయ ముఖచిత్రం మారిపోయేలా కనిపిస్తోంది. వైఎస్ జగన్ బాబాయ్ వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి చుట్టూ ఉచ్చు బిగిస్తోంది. ఈ హత్యకేసులో ప్రధాన నిందితుడిగా చూపించే ప్రయత్నం చేస్తోంది. ఇప్పటికే పలుమార్లు సీబీఐ ఎంపీ అవినాశ్ రెడ్డిని విచారించిన సంగతి తెలిసిందే. అయితే అవినాశ్ రెడ్డి అరెస్ట్ తథ్యం అంటూ



ప్రతిపక్షాలు ఢంకా మోగిస్తున్నాయి. మరోవైపు సీబీఐ చర్యలు సైతం ఆ దిశగానే అన్నట్లు దర్యాప్తు జరుగుతుంది. ఒకవేళ ఎంపీ అవినాశ్ రెడ్డి ఈ కేసులో ఇబ్బందులు ఎదుర్కొంటే రాజకీయ భవితవ్యం ఖచ్చితంగా దెబ్బతింటుంది. అవినాశ్ రెడ్డి ఒకవేళ జైలుకు వెళ్తే కడప లోక్ సభ నియోజకవర్గం నుంచి ఎవరిని బరిలోకి దించుతారనే చర్చ జరుగుతుందికడప జిల్లా అంటే వైఎస్ఆర్ కుటుంబానికి కంచుకోట. కడప లోక్‌సభ స్థానాన్ని అత్యధిక సార్లు కైవసం చేసుకున్నది వైఎస్ కుటుంబ సభ్యులే. వైఎస్ రాజశేఖర్ రెడ్డి, వైఎస్ జగన్, వైఎస్ వివేకానందరెడ్డి, ఇప్పుడు వైఎస్ అవినాశ్ రెడ్డి కడప లోక్‌సభ నియోజకవర్గం నుంచి గెలుపొందారు. ఇలా తరాలు మారినా వైఎస్ కుటుంబ సభ్యులే ఎంపీ పీఠాన్ని దక్కించుకుంటున్నారు అనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే వచ్చే ఎన్నికల్లో కడప లోక్‌సభ నుంచి అవినాశ్ రెడ్డియే పోటీ చేస్తారా లేదా అన్న సందేహం నెలకొంది. అవినాశ్ రెడ్డి మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో నిందితుడిగా ఉన్న నేపథ్యంలో ఈసారి కడప లోక్‌సభ బరిలో ఎవరు ఉంటారనేది ఉత్కంఠగా మారుతోంది. దశాబ్దాలుగా వైఎస్ఆర్ కుటుంబ సభ్యులే కడప లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసి గెలుపొందుతున్నారు. అయితే ఈ లోక్ సభ స్థానాన్ని చేజారనీయకుండా ఉండేందుకు వైఎస్ జగన్ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. కడప లోక్‌సభ స్థానం నుంచి అవినాశ్ రెడ్డిని బరిలోకి దించని పరిస్థితుల్లో దుష్యంత్ రెడ్డి అనే యువ నేతను బరిలోకి దించుతారనే ప్రచారం జరుగుతుంది.ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు దుష్యంత్ రెడ్డి దగ్గరి బంధువు. సోదరుడు వరుస అవుతారు. కమలాపురం నియోజకవర్గంలోని వీరపునాయునిపల్లె మండలం తాటిమాకులపల్లె దుష్యంత్ రెడ్డి స్వగ్రామం. దుష్యంత్ రెడ్డికి కమలాపురం, జమ్మలమడుగు నియోజకవర్గాలలో మంచి పట్టుంది. 2019లో జమ్మలమడుగు నియోజకవర్గ పరిశీలకుడిగా పని చేశారు. వైసీపీలో చాలా యాక్టివ్ పర్సన్. అయితే గత ఎన్నికల్లో కమలాపురం టికెట్ ఆశించి భంగపడ్డారు. ఈసారికి వద్దు అని అన్న వైఎస్ జగన్ చెప్పడంతో దుష్యంత్ రెడ్డి వెనక్కి తగ్గినట్లు ప్రచారం ఉంది. ఎన్నికల సమయానికి వైఎస్ వివేకానందరెడ్డి మరణించడంతో జమ్మలమడుగు, కమలాపురం నియోజకవర్గాల్లో వైసీపీ గెలుపును దుష్యంత్ రెడ్డి తన భుజస్కందాలపై వేసుకున్నారని టాక్.ఈ రెండు నియోజకవర్గాల్లో మంచి పట్టు ఉండటంతోపాటు యువ పారిశ్రామికవేత్తగా గుర్తింపు రావడం..సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్‌గా ఉండటంతో వచ్చే ఎన్నికల్లో దుష్యంత్ రెడ్డిని బరిలోకి దించాలనే యోచనలో వైఎస్ జగన్ ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి వైఎస్ వివేకా హత్యకేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఏ-8 నిందితుడిగా సీబీఐ చేర్చింది. వైఎస్ అవినాశ్ రెడ్డిని అరెస్ట్ చేసే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. వైఎస్ వివేకా హత్యకేసులో అవినాశ్ రెడ్డి అరెస్ట్ అయితే అది వైసీపీపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వైఎస్ అవినాశ్ రెడ్డిని ఒకవేళ పక్కన పెడితే కడప లోక్‌సభ నియోజకవర్గం నుంచి దుష్యంత్ రెడ్డిని ప్రత్యామ్నాయంగా వైసీపీ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ అవినాశ్ రెడ్డి వల్ల పార్టీకి మైనస్‌గా మారితే సైలెంట్‌గా ఆయనను పక్కన పెట్టి దుష్యంత్ రెడ్డిని తెరమీదకు తీసుకొస్తారని వైఎస్ఆర్ కడప జిల్లా పొలిటికల్ సర్కిల్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి.

## కాలువలో పడిన పెళ్లి బస్సు.. ఏడుగురు దుర్మరణం

**ఒంగోలు**



ప్రకాశం జిల్లా దర్శి లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పెళ్లి బస్సు అదుపుతప్పి సాగర్ బ్రాంచి కాలువలో పడడంతో ఏడుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు.. మృతుల్లో ఆరుగురు మహిళలుతో పాటు ఒక వృద్ధుడు ఉన్నారు. వీరంతా పొదిలి నుండి కాకినాడకు ఓ ఫంక్షన్ కు వెళ్తున్నట్లు తెలిపారు... కాకినాడ ఫంక్షన్ కు ఒంగోలు డిపోకు చెందిన ఆర్టీసీ బస్ లో వీరంతా ప్రయాణిస్తున్నారు. చనిపోయిన వారిలో ఓ మైనర్ బాలిక కూడా ఉంది.బస్సులో మొత్తం 37 మంది ప్రయాణికులు ఉన్నారు. చనిపోయిన ఏడుగురు వ్యక్తులు మినహా మిగిలిన 30 మంది ప్రయాణికులు గాయాల పాలయ్యారు. నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. గాయపడ్డ వారిని 108 వాహనాల్లో దర్శి ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. ప్రయాణం జరిగిన అరగంట సమయంలోనే ఈ ప్రమాదం జరిగింది. ఎదురుగా వస్తున్న లారీను తప్పించబోయి సాగర్ కాలువలో బస్సు పడడంతో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు క్షతగాత్రులు తెలిపారు. బస్ డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉండడంతో ఒంగోలుకు తరలించారు. మృతులు అబ్దుల్ ఫ్లాజిజ్ (65), అబ్దుల్ హనీ (60), షేక్ రమీజ్ (48), ముళ్ళ నూర్జహాన్ (58), ముళ్ళ జానీ బేగం (65), షేక్ సబీనా (35), షేక్ హీనా (6).

## ఆర్టీసీ బస్సు ప్రమాదంపై సీఎం దిగ్భ్రాంతి

**మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం**

**అమరావతి**

ప్రకాశం జిల్లా దర్శి సమీపంలో ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురికావడంపై ముఖ్యమంత్రి శ్రీ వైయస్.జగన్‌గ్భ్రాంతి వ్యక్తంచేశారు. పొదిలి నుంచి కాకినాడకు పెళ్లిబృందంతో వెళ్తున్న బస్సు ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి పక్కనే ఉన్న ఎన్సీపీ కాల్వలో పడిపోయిందని, ఈ ఘటనలో 7 గురు ప్రాణాలు కోల్పోయారని అధికారులు తెలిపారు. ప్రమాదం జరిగిన స్థలానికి పోలీసు సిబ్బంది సహా ఇతర అధికారులు వెళ్లారని, సహాయక చర్యలు చేపట్టారని, క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించిన విషయాన్ని ముఖ్యమంత్రికి వివరించారు. ఈ ఘటనలో గాయపడ్డ వారికి మెరుగైన వైద్యసేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు తోడుగా నిలవాలన్నారు

## ప్రజల కోసమే జగనన్న ప్రభుత్వం

**కోడుమూరు**



కోడుమూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ జరదొడ్డి సుధాకర్ కోడుమూరు మండలంలోని పులకుర్తి గ్రామంలో "గడపగడపకు మన ప్రభుత్వం" కార్యక్రమాన్ని నిర్వహించారు.× ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి కోడుమూరు గ్రామానికి చేరుకున్న కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ కు స్థానిక గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే స్థానిక గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్స్ తో కలిసి గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వంలో సీఎం జగనన్న వారికి వివిధ పథకాల ద్వారా ఏ విధంగా లబ్ధి చేకూర్చింది.. ఎంత లబ్ధి పొందింది వారికి వివరంగా వివరించారు. ఇంకా వారికి ఏవైనా సమస్యలు ఉంటే వాటిని తెలుసుకొని దానికి సంబంధించిన అధికారితో సమన్వయం చేసుకొని ఆ సమస్యకు పరిష్కారం మార్గాన్ని చూపుతూ ముందుకు సాగారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చంద్రావర ప్రభ, మార్కెట్ డైరెక్టర్ ఇమ్మానియేల్, వైసిపి నాయకులు సత్య రెడ్డి, నాగరాజు, ఉప్పరి నాగేంద్ర, లక్ష్మణ్, బోయ గోపాల్, గొల్ల శంకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్ వ్యవస్థ పై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

**కర్నూలు**

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న వాలంటీర్ వ్యవస్థపై విమర్శలు చేసిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ డిమాండ్ చేశారు. కర్నూల్ నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వాలంటీర్ వ్యవస్థ పై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ వ్యవస్థను ప్రజలకు చేరువ చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వాలంటీర్ వ్యవస్థను విజయవంతంగా అమలు చేస్తున్నారని ఆయన వివరించారు. రాష్ట్రంలో రాజకీయాలకు అతీతంగా పనిచేస్తున్న వాలంటీర్ వ్యవస్థ పై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఒక సామాజిక వర్గాన్ని దృష్టిలో పెట్టుకొని విమర్శలు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్య దేశంలో ఎవరు పార్టీ విధానాలను వారు చెప్పుకునే హక్కు ఉందని, అయితే ఇతర పార్టీల విధాన పై విమర్శలు చేయడం ఎంత మాత్రం సహే తుకం కాదని ఆయన వివరించారు. పవన్ కళ్యాణ్ సినీ నటుడు అయితే కావచ్చు అని, అయితే ప్రభుత్వంలో పనిచేస్తున్న వాలంటరీ వ్యవస్థపై తనకు ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం ఎంత మాత్రం తగదు అన్నారు. వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పథకాల నేరుగా ప్రజలకు అందిస్తున్న విషయాన్ని మరువద్దని సూచించారు. కరోనా సమయంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత మాత్రం బాగా లేకపోయినప్పటికీ ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. ఇందులో వాలంటీర్ వ్యవస్థ పాత్ర మరువలేనిదని ఆయన సూచించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తన పార్టీ విధానాలను ప్రజలకు వివరించవచ్చుని, అయితే తమపై ఎందుకు ఏడుస్తున్నాడని ఆయన ప్రశ్నించారు. గతంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు చేసింది ఏమీ లేదని, కేవలం తమ సామాజిక వర్గానికి, పార్టీ వర్గాలకే ప్రయోజనాలు చేకూర్చారని వివరించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వాలంటీర్ వ్యవస్థ పై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్ వాలంటీర్ వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పేంతవరకు వాలంటీర్లు తమ ఆందోళన కొనసాగించాలని ఆయన సూచించారు.

## బీసీలు రాజకీయంగా రాణించాలి..!

**కమాన్ పూర్**



బీసీలు రాజకీయంగా రాణించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ కోరారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం ముందు "బీసీ రాజకీయ ప్లీనరి " కార్యక్రమ సభ గోడ పత్రికలను మంగళవారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ నెల 15న హైదరాబాద్ లోని మన్సూరాబాద్ లోని కే. బీ. ఆర్ కన్వెన్షన్ లో "బీసీల రాజకీయ ప్లీనరి " నిర్వహించడం జరుగుతుందన్నారు. జనాభా దామాషా పద్ధతిలో బీసిలకు రాజకీయంగా వాటా ఉండాలన్నారు. బీసీల రాజకీయ ప్లీనరి కార్యక్రమానికి జిల్లాలోని అన్ని మండలాల్లోని గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో బీసిలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. బీసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పొన్నం నవీన్ ఆధ్వర్యంలో జరిగిన వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బీసి నాయకులు మచ్చగిరి రాము, జంగపెల్లి అజయ్, జంగపెల్లి పెద్ద శ్రీనివాస్, గౌడ్, కాస రవి మట్ట నర్సయ్య, నగునూరి నర్సయ్య గౌడ్, గర్రెపెల్లి వెంకన్న గౌడ్, అనవేన లక్ష్మీరాజం, ఆకుల రమేష్, గసిగంటి అజయ్, ఈదునూరి ఎల్లయ్య, జంగపెల్లి చిన్న శ్రీనివాస్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిక్ 3-వీలర్లను అందజేసిన ఇటిఓ మోటార్స్

**హైదరాబాద్ జూలై 11**




ఎండ్-టు-ఎండ్ ఎలక్ట్రిక్ మొబిలిటీ ఎకోసిస్టమ్‌ను అందించే భారతదేశంలోని అతిపెద్ద సంస్థల్లో ఒకటైన ఇటిఓ మోటార్స్, తన ఇటిఓ ఎంపవర్స్ ప్రోగ్రామ్ ద్వారా హైదరాబాద్‌లోని చార్మినార్‌కు చెందిన మహిళలు మరియు పురుషుల డ్రైవర్లకు 30 ఎలక్ట్రిక్ 3-వీలర్లను అందించింది. ఈ కార్యక్రమం ద్వారా, డ్రైవర్లకు న్యాయమైన ఉపాధి అవకాశాలను అందించడంతోపాటు ఆరోగ్య మరియు జీవిత బీమా కవరేజీ వంటి అత్యంత బహుమానమైన ప్రోత్సాహకాలు ఒ ప్రయోజనాలను పొందగలరు. వీటిని అసదుద్దీన్ ఒవైసీ, పార్లమెంటు సభ్యుడు, వై.సతీష్ రెడ్డి, చైర్మన్, తెలంగాణ రాష్ట్ర పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ జై భారతి, వ్యవస్థాపకుడు, ఎంఓడబ్లుఓ సురేందర్ నాథ్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, ఇటిఓ మోటార్స్,ఆంథోనీ డేనియల్స్, చీఫ్ బిజినెస్ ఆఫీసర్, ఇటిఓ మోటార్స్; మరియు బాబీ అజ్మీరా, ప్రెసిడెంట్ - మహిళా సాధికారత, ఇటిఓ మోటార్స్ చేతుల మీదుగా అందజేశారు.పార్లమెంటు సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీ ఎలక్ట్రిక్ త్రీ-వీలర్లను జెండా ఊపి ప్రారంభించారు. ఉపాధి అవకాశాలను సృష్టించడం మరియు మన మహిళలకు సాధికారత కల్పించడంలో ఇటిఓ మోటార్స్ నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఈ ప్రయాణంలో ఇటిఓ మోటార్స్ వారి తిరుగులేని మద్దతు కోసం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు. ఇటిఓ మోటార్స్ యొక్క సహకారంతో రాబోయే ఆరు నెలల్లో అదనంగా వంద మంది మహిళలు మరియు పురుషుల డ్రైవర్లకు ఉపాధి అవకాశాలను కల్పించనున్నట్లు తెలిపారు. కాకుండా ఇఎం యజమానులకు సౌలభ్యం మరియు ప్రాప్యతను మెరుగుపరుస్తాయి.ఈసందర్భంగా టిఎస్ఆర్ఇడిసిఓ చైర్మన్ శ్రీ సతీష్ రెడ్డి మాట్లాడుతూ, "పునరుత్పాదక ఇంధన రంగంలో ఇది చాలా ముఖ్యమైన మైలురాయి. పర్యావరణ ప్రయోజనాలతో పాటు, మేము మహిళలకు ఉపాధి అవకాశాలను కూడా అందించగలుగుతున్నామన్నారు. ఇటిఓ మోటార్స్ హెడ్ మొబిలిటీ సర్వీసెస్ శ్రీ సురేందర్ నాథ్ మాట్లాడుతూ, " ఇటిఓ ఎంపవర్స్ ప్రోగ్రామ్ కింద మా ఎలక్ట్రిక్ 3-వీలర్స్ మరియు సాధికారత కలిగిన మహిళలు మరియు పురుషుల డ్రైవర్‌లను జోడించినందుకు మేము చాలా సంతోషంగా ఉందన్నారు. ఎలక్ట్రిక్ మొబిలిటీ భవిష్యత్తు అని మేము భావిస్తున్నందున ఇది మాకు కీలకమైన ఫోకస్ ప్రాంతం, ఇంకా అనేక మంది మహిళలు మరియు పురుషులు ముందుకు వచ్చి విద్యుత్ విప్లవంలో భాగం కావాలని మేము కోరుకుంటున్నామన్నారు.

## సంస్కృతి, సాంప్రదాయాలను చాటి చెప్పేవి పండుగలు

**మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**

**హైదరాబాద్**

గోషామహల్, మలక్ పేట, కంటోన్మెంట్ నియోజకవర్గాల పరిధిలోని దేవాలయాలకు బోనాల ఉత్సవాల ఆర్థిక సహాయం చెక్కులను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మంగళవారం పంపిణీ చేసారు.

మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బోనాలను రాష్ట్ర పండుగగా ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్. ఎంతో విశిష్టత కలిగిన బోనాల ఉత్సవాలు నేడు విశ్వవ్యాప్తం అయ్యాయి. ప్రయివేట్ దేవాలయాలకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. ఈ నెల 16 న జరిగే పాత బస్తీ బోనాలకు అన్ని ఏర్పాట్లను చేయడం జరిగింది. 26 దేవాలయాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించడం జరుగుతుంది. బోనాల సందర్భంగా వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని అన్నారు.

ప్రజా తపన
prajathapana.com
News that matters

బుధవారం 12 జులై 2023

## రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం

**అనకాపల్లి**

అనకాపల్లి పెరుగుబజార్, స్టేషన్ రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి. 50 అడుగుల రోడ్డు విస్తరణ పను లకు జీవీఎంసీ అధికారులు శ్రీకారం చుట్టారు. రోడ్డు విస్త రణ జరిగితే పట్టణ రూపురేఖలు మారనున్నాయి. వాణిజ్య కేంద్రం గా పేరుగాంచిన అనకాపల్లిలో ఈ రోడ్డు విస్తరణ జరిగితే రైల్వేస్టే షన్ వరకు ట్రాఫిక్ సమస్య తీరనుంది. అనకాపల్లి చిన్ననాల్ రోడ్లు జంక్షన్ నుండి రైల్వే స్టేషన్ రోడ్డు విస్తరణ చెయ్యాలని ఎప్పటి నుంచో ప్రతిపా దనలు ఉన్నాయి.ఎట్టకేలకు కార్యరూపం దాల్చ డంతో రహదారు లకు మోక్షం కలుగ నుంది.

## వాలంటీర్ల నిరసన




**గాజువాక**

ఏలూరులో జరిగిన సభలో పవన్ కళ్యాణ్ వాలంటరీ వ్యవస్థపై కామెంట్ చేసినందుకు పవన్ కళ్యాణ్ బహిరంగ క్షమాపణ చెప్పాలని గాజువాక మున్సిపల్ పరిధిలో గల వాలంటీర్లు నిరసన వ్యక్తం చేస్తూ మున్సిపల్ ఆఫీస్ నుంచి పాత కూడలి దాకా ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో భారీ సంఖ్యలో మహిళా వాలంటరీలు పాల్గొని పవన్ కళ్యాణ్ డౌన్ డౌన్ అని నినాదాలు చేశారు.

## పైసలు, పదవులకోసం పార్టీ మారం

**నల్గొండ**

నల్లగొండ జిల్లా పరిధిలోని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కు కుందూరు జైవీర్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటరిచ్చారు. పెద్దాయన జానారెడ్డిని విమర్శించే స్థాయి నీది కాదంటూ ఫైరయ్యారు. గులాబీ కండువా ఎప్పుడు కప్పుకుంటావ్..? అని ఎద్దేవా చేసిన భగత్.. నిజంగా మేం గులాబీ కండువా గనుక కప్పుకుంటే మీకు రాజకీయ భవిష్యత్తు ఉండదని హాట్ కామెంట్స్ చేసారు. మేము నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేస్తామని, మీ మాదిరిగా పదవుల కోసం పైసల కోసం పార్టీలు మారమని అన్నారు. జైవీర్ చేపట్టిన గిరిజన చైతన్య యాత్ర ముగింపు సభలో ఘాటు కౌంటర్ ఇచ్చారు.

## స్కూల్ బస్ ఢీకొని చిన్నారి మృతి

**రంగారెడ్డి**

రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని నాదర్గుల్ గ్రామంలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో స్కూల్ బస్సు ఢీకొని ఐదు సంవత్సరాల బాలిక భావన(5) మృతి చెందింది. బాలాపూర్ లోని సిస్టర్ నివేదిత కు చెందిన స్కూల్ బస్ నదర్గుల్ లోని రాజీవ్ గృహ కల్పన విద్యార్థులను దించి వెళుతుండగా కాలనీకి చెందిన భానను ఢికొట్టడంతో అక్కడికీ అక్కడ మృతి చెందింది.
దీంతో ఆగ్రహించిన కాలనీకి చెందిన ప్రజలు బస్ అద్దాలు ధ్వంసం చేశారు. ఆదిభట్ల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. చిన్నారి భావన మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఇబ్రహీం పట్నం మార్చురీకి తరలించారు.

## గ్యాస్ లీక్ తో అగ్ని ప్రమాదం



**హైదరాబాద్**

హైదరాబాద్ దోమలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో గ్యాస్ లీక్ అయి మంటలను అంటుకొని ఏడుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని గాంధీ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో ఆరుగురు పరిస్థితి విషమంగా వుంది. దోమలగూడ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరు కొని వివరాలు సేకరించారు. గ్యాస్ లీకేజీ ప్రమాదంలో పద్మ (55), ఆమె కూతురు ధనలక్ష్మి( 30) ధనలక్ష్మి పిల్లలు అభినవ్ (8), శరణ్య (6) విహార్ (3) పద్మ చెల్లెలు నాగులమ్మ. వీరందరూ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బోనాల పండుగను పురస్కరించుకొని తల్లిగారింటికి ధనలక్ష్మి ఆమె పిల్లలు, పద్మ చెల్లెలు నాగులమ్మ వచ్చారు.

## మోడీ పై పోస్టర్లు-బీజేపీ మండిపాటు

**అల్వాల్**

మంగళవారం నాడు ఈ రోజు బీజేపీ అల్వాల్ సర్కిల్ అధ్వర్యంలో “ నరేంద్ర మోడీ పై కెసిఆర్ ను అవినీతి నుండి కాపాడుతున్నడని అనుచిత పోస్టర్లు వెలిశాయి. దాంతో బీజేపీ శ్రేణులు మండిపడ్డాయి. కోట్లాది మంది ఆరాధ్యుడయిన ప్రధాని నరేంద్ర మోడీని కించపరుస్తూ, బీజేపీ కార్యకర్తల మనోభావాలు దెబ్బతినేలా చేసిన దోషులను వెంటనే కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ దిష్టి బొమ్మను అల్వాల్ సర్కిల్ మీసేవ కూడలి లో దహనం చేసారు. తరువాత ర్యాలీ గా అల్వాల్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి పిర్యాదు చేసారు.

# గ్రావెల్ తవ్వకాలపై వైసీపీలో వర్గపోరు

**నెల్లూరు, జూలై 11 :**

పెన్నా నది పరివాహక ప్రాంతం కావడంతో నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గంలో భూములకు డిమాండ్ ఎక్కువ. నియోజకవర్గంలోని బుచ్చిరెడ్డి పాలెం.. కొడవలూరు.. కోవూరు.. విడవలూరు మండలాల్లో గ్రావెలతోపాటు ఇసుక అధికంగా లభిస్తుంది. ఇవే స్థానిక వైసీపీ నేతలకు కాసులు కురిపిస్తున్నాయి. ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం సైతం ప్రస్తుతం చర్చగా మారింది. అధికారపార్టీ వర్గాల్లోనే కుమ్ములాటలకు.. వర్గపోరుకు.. కేడర్‌కు ఎమ్మెల్యేకు మధ్య దూరం పెరగడానికి కారణమైందని చెబుతున్నారు.కోవూరు నియోజకవర్గంలోని మండలాలకు పార్టీ నేతలను ఇంఛార్జులుగా నియమించారు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి. వారికే పూర్తి బాధ్యతలు అప్పగించారు. దాంతో ఆ నాయకులు ప్రతి విషయంలో జోక్యం చేసుకుంటూ సమస్యలు సృష్టిస్తున్నారని పార్టీలోనే విమర్శలు ఉన్నాయి. మూడేళ్లుగా ఇదే జరుగుతున్నా ఎమ్మెల్యే లైట్ తీసుకుంటున్నారట. కొడవలూరులో ఆఅటూ అధ్యక్షుడు చలపతిరావు చెప్పిందే వేదంగా మారిపోయిందట. అక్కడేం జరగాలన్నా చలపతిరావు అనుమతి కావాలని పార్టీ వర్గాలే చెబుతున్నాయి. ఇటీవల మండలంలో గ్రావెల్ తవ్వకాలపై వైసీపీలో వర్గపోరు మొదలైంది. సమస్య ఎమ్మెల్యే దృష్టికి వెళ్లింది. అన్నీ విన్న ప్రసన్నకుమార్‌రెడ్డి ఏదీ పట్టించుకోలేదట .విడవలూరు మండలంలో వైసీపీ నేతల మధ్య పంపకాల్లో తేడాలు వచ్చాయట. ఎమ్మెల్యే పేరు చెప్పి కొందరు డబ్బులు వసూలు చేశారని గుప్పుమంది. ఆ సంఘటనపై మాత్రం ప్రసన్న కుమార్‌రెడ్డి భగ్గుమన్నారు. ఇందుకూరుపేట మండలంలో పార్టీ నేతలు శ్రీనివాసరెడ్డి, ఆదిశేషారెడ్డిలపై మరో నేత సురేష్‌రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. నేతల అవినీతి చిట్టా బయటపెడతానని సురేష్‌రెడ్డి చెప్పడంతో కలకలం రేగింది. కొందరు నాయకులైతే.. జనాల్లో డ్యామేజీ అవుతోందని భావించి.. నేరుగా ఎమ్మెల్యే దగ్గర పంచాయితీ పెట్టారట. పార్టీలో వారైనా ఉండాలి లేదాంటే మేమైనా వెళ్లిపోతామని తెగేసి చెప్పారట .బుచ్చిరెడ్డిపాలెం మండలంలో వైసీపీ నేత సూరా శ్రీనివాసరెడ్డి సర్వం తానై వ్యవహరిస్తున్నారట. ఇక్కడ ఇసుక, గ్రావెల్ తవ్వకాలపై నిత్యం తగువే. కొందరు కోట్లు గడించారని పార్టీ వర్గాలే ఆరోపిస్తున్నాయి. పైగా వైసీపీకి మొదటి నుంచి పనిచేస్తున్న వారిని కాదని.. కొత్తగా వచ్చిన వారికి ఎలా పెత్తనం ఇస్తారని ప్రశ్నిస్తున్నారట. అయితే ఎమ్మెల్యేకు స్నేహితుడిగా ఉన్న తనను ఎవరూ ఏమీ చేయలేరని ఒక నాయకుడు చేస్తున్న ప్రకటనలు కేడర్‌ను దిక్కుతోచని స్థితిలో పడేస్తున్నాయి. ఈ మండలంలో జరుగుతున్న వ్యవహారాలను కొందరు వైసీపీ నేతలు సీఎం జగన్‌కు ఫిర్యాదు చేసినట్టు సమాచారం. ఇక కోవూరు మండలంలోనూ ఇదే పరిస్థితి ఉందట. అక్కడా వాటల కోసం పార్టీ నేతలు గొడవలు పడుతున్నారు.మొత్తానికి ఒక్కో మండలాన్ని ఒక్కో నేతకు అప్పగించి.. ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఏదీ పట్టించుకోవడం లేదనే వైసీపీ కేడర్ గుర్రుగా ఉంది. తనకు కావాల్సిన వాళ్లకు మండలాలు రాసిచ్చేసి.. అక్కమార్జనకు లైసెన్స్ ఇచ్చారని పార్టీ నేతలే వాపోతున్నారు. సొంత పార్టీ వాళ్లకే మామూళ్లు ఇచ్చుకోవాల్సి వస్తోందని కేడర్ గగ్గోలు పెడుతోంది. అన్నీ తెలిసిన ఎమ్మెల్యే ఎందుకు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారో పార్టీ శ్రేణులకు అర్థం కావడం లేదట.

# 20వ తేదీన కాంగ్రెస్‌లోకి జూపల్లి

**- కొల్లాపూర్ సభకు హాజరు కానున్న ప్రియాంకా గాంధీ**

**మహబూబ్ నగర్**

మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు 20వ తేదీన కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. కొల్లాపూర్ లో భారీ బహిరంగసభ ఏర్పాటు చేశారు. ఈ సభకు ప్రియాంకా గాంధీ హాజరు కానున్నారు. ఈ సభలో జూపల్లి తోపాటు ఎమ్మెల్సీ కూచుకుల్లా దామోదర్ రెడ్డి తోపాటు మరికొందరు పార్టీలో చేరనున్నారు . కొల్లాపూర్ సభ ఖమ్మం సభకంటే విజయవంతం అవుతుందని కాంగ్రెస్ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. బిజెపి లో లుకలుకలున్నాయి .. కాషాయం పార్టీలో చాలామంది నేతల మధ్య భిన్నాభిప్రాయాలు న్నాయన్నారు. బిఆర్ఎస్ ను ఎదుర్కొనే పార్టీ కాంగ్రెస్ ఒక్కటేనని ఎన్ని మాయమాటలు చెప్పిన బిఆర్ఎస్, బీజేపీలను నమ్మరని మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు.
100 సీట్లతో రాష్ట్రంలో 300 సీట్లతో కేంద్రంలో కాంగ్రెస్ సర్కార్ లు ఏర్పడ నున్నాయి. ప్రజా ప్రభుత్వం కావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటెయ్యాలని పిలుపు నిచ్చారు. కొల్లాపూర్ సభా ఏర్పాట్లపై చర్చించేందుకు సోమవారం భట్టి విక్రమార్క నివాసానికి జూపల్లి కృష్ణారావు వచ్చారు. పాదయాత్ర విజయవంతపై భట్టికి జూపల్లి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా జూపల్లి మీడియాతో మాట్లాడుతూ కొల్లాపూర్లో జరగబోయే బహిరంగ సభకు రావాలని భట్టిని కోరినట్లు తెలిపారు. ప్రజా సమస్యలపై అనేక విషయాలు యాత్రలో తెలుసుకున్నట్లు భట్టి చెప్పారన్నారు. మహబూబ్ నగర్ జిల్లా నేతలంతా కలిసిమాట్లాడుకున్నామని పారు. సభకు జాతీయ నేతలు రాబోతున్నారని సభను సక్సెస్ చెయ్యాలని చూస్తున్నామన్నారు. అన్ని నియోజకవర్గాల నుంచి నేతల చేరికలు ఉంటాయన్నారు. కూచుకుల్లా దామోదర్ రెడ్డి ఆయన కుమారుడు, మేఘా రెడ్డితో పాటు చాలామంది నేతలు కాంగ్రెస్లో చేరనున్నట్లు జూపల్లి కృష్ణారావు వెల్లడించారు.జూపల్లి కాంగ్రెస్లో చేరుతున్నందుకు ధన్యవాదాలు అని భట్టి అన్నారు. జూపల్లి చేరిక పార్టీకి, రాష్ట్రానికి ఉపయోగపడుతుందన్నారు. చేరిక సమయంలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని.. సభ ద్వారా తెలంగాణ సమాజానికి ఓ మెసేజ్ వెళ్లనుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నేతలు క్యాడర్ కదిలిరావాలని పిలుపునిచ్చారు.జూపల్లి కృష్ణారావు మొదట కాంగ్రెస్ లోనే ఉండేవారు. తెలంగాణ ఉద్యమ సమయంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి కూడా అయ్యారు. 2018 ఎన్నికల్లో ఆయన కాంగ్రెస్ అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. ఆ తర్వాత ఆయన బీఆర్ఎస్ లో చేరడంతో జూపల్లి కృష్ణరావుకు ప్రాధాన్యం తగ్గిపోయింది. వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ కూడా ఇచ్చే అవకాశం లేకపోవడతో ఆయన కాంగ్రెస్ లో చేరాలని నిర్ణయించుకున్నారు.

# ఆదివాసీపై మూత్రవిసర్జన కేసులో ట్విస్ట్..

**వేరే వ్యక్తి కాళ్లు కడిగి డ్రామా లాడా డంటూ సీఎం చౌహాన్పై విమర్శలు**

**భోపాల్**

మధ్యప్రదేశ్లోని సిదీలో గిరిజన యువకుడిపై అగ్రవర్ణానికి చెందిన పర్వేశ్ శుక్లా అనే వ్యక్తి మూత్రవిసర్జన చేసిన ఘటన దేశ వ్యాప్తంగా తీవ్రచర్చకు దారితీసిన సంగతి తెలిసిందే. దీనిపై ఆ రాష్ట్ర సీఎం శివరాజ్సింగ్ చౌహాన్ స్పందిస్తూ బాధితుడిని గత గురువారం తన నివాసానికి పిలిపించి అతని కాళ్లు కడిగి క్షమాపణ కోరారు కూడా. ఐతే ఈ ఘటనకు సంబంధించిన వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంతో సిద్ధి మూత్ర విసర్జన ఘటనపై రాజకీయాలు వాడీవేడీగా చుట్టుముడుతున్నాయి. ముఖ్యమంత్రి శివరాజ్ చౌహాన్ కాళ్లు కడిగిన వ్యక్తి అసలు బాధితుడు కాదని, అసలు వ్యక్తి కాళ్లు కడగకుండా సీఎం నాటకాలాడా డంటూ కాంగ్రెస్ ధ్వజమెత్తింది. అంతేకాకుండా సీఎం చౌహాన్ కాళ్లు కడిగిన వ్యక్తి, వీడియోలోని వ్యక్తికి చాలా తేడా ఉందని సోషల్ మీడియాలో కూడా పలువురు అనుమానాలు లేవనెత్తుతున్నారు.
మరోవైపు తాను అసలైన బాధితుడిని కాదని, ఆ వీడియోలో ఉన్న వ్యక్తిని తాను కాదంటూ సీఎంతో కాళ్లు కడిగించుకున్న దశమత్ రావత్ కూడా పేర్కొన్నారు. నిందితుడు ప్రవేశ్ శుక్లా తనతో బలవంతంగా సంతకం చేయించారని దశమత్ తెలిపాడు. మూత్ర విసర్జన కేసులో వేరొకరి కాళ్లు కడిగి డ్రామా చేసిన సీఎం శివరాజ్ చౌహాన్ను ప్రతిపక్షాలతోపాటు పలువురు నెటిజన్లు విమర్శిస్తున్నారు. ఐతే బీజేపీ ఈ వాదనను తోసిపుచ్చింది. గిరిజనులు, వెనుకబడిన తరగతులపై అఘాయిత్యాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పునరుద్ఘాటించింది.

# బాలుడిని పాఠశాలలో చేర్పించిన అధికారులు

**నాగర్ కర్నూల్**

నాగర్ కర్నూల్ జిల్లా లోని లింగాల మండల పరిధిలోని సురపూర్ గ్రామానికీ చెందిన ఓర్సు నరసింహ .సలేశ్వరమ్మ దంపతులకు కుమారుడు ఓర్సు కార్తిక్ ను ఏడవ తరగతిలో నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు కురుమయా సమక్షంలో ఫౌండేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్ శ్రీనివాసులు పాఠశాలలో చేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ కార్తీక్ ఆరో తరగతి వరకు చదివారు.



తండ్రి ఓర్సు నరసింహ 2017 లో మృతి చెందారు. కుటుంబ భారం ఇబ్బందిగా మారడంతో తల్లి సలేశ్వరమ్మ కుమారుడు ఓర్సు కార్తిక్ ఏడవ తరగతిలో చేర్పించాలని.ఫౌండేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్ శ్రీనివాసులు దుస్తికి తిస్కొచ్చరు. వారు స్పందించి వారిని జిల్లా బాలల పరిరక్షణ కమిటీ దుస్టికి తీసుకువెళ్లి, వారు బాలల సంరక్షణ కమిటీ ద్వారా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించడం జరిగింది. అనంతరం వారిని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం లో చేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్ శ్రీనివాసులు, సి డబ్ల్యూ సి మెంబర్ విష్ణు, లక్ష్మయ్య, ఏళ్ళప్ప, డీ సి పి ఓ ప్రాజెక్ట్ అవుట్ రిచ్ వర్కర్ మధుబాబు. తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ వ్యాఖ్యాలను వక్రీకరిస్తున్నారు

**హైదరాబాద్**

టీపీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డి ఉచిత విద్యుత్ వాక్యాలను వక్రీకరించి మంత్రి కేటీఆర్ మాట్లాడారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. కేటీఆర్ రైతులను తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తున్నారు. కేటీఆర్ తన దిగజారుడు తనాన్ని ప్రదర్శించారు. ఈ రాష్ట్రంలో ఉచిత విద్యుత్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే. ఉచిత విద్యుత్ వెనుక వేల కోట్ల అవినీతి ఉంది. ఇదే అంశాన్ని రేవంత్ మాట్లాడారు. రేవంత్ రెడ్డి మాట్లాడిన పూర్తి వీడియో చూడకుండా ఎలా మాట్లాడతారు. రైతులకు మద్దతు ఇస్తామని మేము చెప్పాం. అధికారంలోకి వచ్చాక 24 గంటల కరెంట్ ఇవ్వటమే కాంగ్రెస్ విధానమని అయన అన్నారు.

## మైనారిటీ ఇస్తేమా స్థల పరిశీలన

**పరిగి**

వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో నవంబర్ 11,12,13 తేదీలలో మైనారిటీ ఇస్తేమా కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున మైనారిటీ లు పాల్గననున్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమనికి సుమారుగా రెండు లక్షల మంది హాజరవ్వనున్నారు. ఈ సభా ప్రాంగనానికి 150 ఎకరాల స్థలాన్ని ఏర్పాటు చేశారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు స్థల పరిశ్రమ నాకోసం జిల్లా కలెక్టర్ నారాయణ, జిల్లా ఎస్పీ కోటి రెడ్డి, జిల్లా వైద్యాధికారిని స్థానిక ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమానికి కావాల్సిన వివరాలని మైనారిటీ నాయకులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా యంత్రాంగం నుంచి కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా కలెక్టర్ నారాయణ తెలిపారు. స్యానిటేషన్, విద్యుత్ ,నీటీ సౌకర్యం రోడ్ల సౌకర్యలు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా జిల్లా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ సభలో ఎవరెవరు పాల్గొంటారు వాటి వివరాలు ఇవ్వాలని సూచించారు. సభకు కావాల్సిన బందోబస్తు ఏర్పాటు చేస్తామని అన్నారు. 50 ఎకరాలలో పార్కింగ్ సౌకర్యం 100 ఎకరాలలో ఇస్తేమా కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

## పోలీసు స్టేషన్ లో హిజ్రాల ఘర్షణ

**నల్గొండ**

నల్గొండ జిల్లా మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో హిజ్రాల వీరంగం సృష్టించారు. ఆర్థిక లావాదేవీల విషయంలో హిజ్రాల మధ్య వివాదం ముదిరింది. రెండు వర్గాలుగా చీలి పోలీస్ స్టేషన్ లో హిజ్రాలు పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నారు. వివాదం ముదిరింది. పోలీస్ స్టేషన్ ఆవరణలోఇరువర్గాలు ఘర్షణపడి రాళ్లు రువ్వుకున్నారు.

## రైలు పట్టాలపై కొండ చరియలు



**విశాఖపట్నం**

కొత్తవలస కిరండల్ కేకే లైన్ లో కొండచ రియలు విరిగిపడటం తో రైళ్ల రాకపోకలు నిలిచిపోయా యి. విరిగిపడ్డ కొండచరియల కారణంగా రైల్వే లైన్ లో ఎక్కడ ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనన్న భయంతో రైల్వే శాఖ అధికారులు, రైల్వే శాఖ సిబ్బంది రైళ్ల రాకపో కలను నిలిపివేసి రైల్వే ట్రాక్ పునరుద్ధరణ చర్యలు చేప ట్టారు. కేకే లైన్ లో ఎక్కడ ఎక్కడ ప్రమాదకరంగ ఉన్నా యో గుర్తించి ముందుజాగ్రత్త చర్యలు చేపట్టారు.

## వివాహిత ఆత్మహత్య

**నెల్లూరు**

ఉమ్మడి నెల్లూరు జిల్లా వెంకటగిరి కలపాడు తెలుగుగంగ కాలువలో దూకి వేముల మహేశ్వరి (35) అనే వివాహిత ఆత్మహత్య చేసుకుంది. ఫోన్ కాల్ సమాచారంతో కుటుంబ సభ్యులులకు స్థానికులు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. సంఘటన స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు బోరున విలపిస్తున్నారు. అప్పులబాధలే ఆత్మహత్యకు కారణమంతున్నారు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆత్మహత్యకు గల కారణాలను విచారిస్తున్నారు.

## ఆరు కుటుంబాల వెలివేత

**ఏలూరు**

ఆధునిక యుగంలో రాచరిక పోకడలు పెచ్చుమీరుతున్నాయి. అనుకూలంగా ఉండే మన వాడు.. అలా లేకుండా పరాయివాడ అన్న విధానంలో అరాచకాలు పెరుగుతున్నాయి. గ్రామ కట్టుబాట్లు, పెద్దరికం పేరుతో బహిష్కరణ వేటులు పడుతూనే ఉన్నాయి. కులం పేరు చెప్పి కొందరు మరింత రెచ్చిపోతున్నారు. తాము చెప్పినట్లు చేయకపోతే కులం నుంచి వెలివేస్తున్నారు. ఇలాంటి ఘటన పశ్చిమగోదావరి జిల్లా మిద్దెవారిపాలెంలో జరిగింది. గ్రామం నుంచి 6 కుటుంబాలను కుల పెద్దలు వెలివేశారు. చెరువుల తవ్వకం, అంబేద్కర్ విగ్రహం నెలకొల్పిన విషయంలో వివాదం తలెత్తింది. నిత్యావసర వస్తువులు కూడా ఇవ్వొద్దని ఆదేశించారు. కక్షతో వెలివేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

# రాధా... మళ్లీ పార్టీ మారతారా...

**విజయవాడ, జూలై 11 :**



వంగవీటి రాధాకృష్ణ పార్టీ మారబోతున్నారా? టీడీపీని వీడతారా?. వంగవీటి రంగా అభిమానులు అంతా ఏకం కావాలని పిలుపునివ్వడం వెనుక ఉద్దేశం ఏంటి?. వంగవీటి రంగా జయంతి వేడుకల్లో టీడీపీ నాయకులు కనిపించకపోవడం వెనుక మర్మమేంటి?. ఇవి బెజవాడ ప్రజల మదిని తొలిచివేస్తున్న ప్రశ్నలు. వంగవీటి మోహన రంగా రాజకీయ వారసుడిగా వంగవీటి రాధాకృష్ణ రాజకీయాల్లోకి ఆరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. వచ్చీ రాగానే ఎమ్మెల్యేగా గెలుపొందిన వంగవీటి రాధా ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. అయినప్పటికీ యూత్‌లో వంగవీటి రాధాకు ఉన్న క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు.అయితే వంగవీటి రాధా రాబోయే రోజుల్లో పార్టీ మారతారనే ప్రచారం జరుగుతుంది. వంగవీటి రంగా హత్య టీడీపీ హయాంలోనే జరిగింది. చంద్రబాబే వంగవీటి రంగాను హత్య చేయించారని ఇప్పటికీ అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విమర్శలు చేస్తోంది. ఇలాంటి తరుణంలో టీడీపీలో ఉండటం వల్ల వంగవీటి రాధాకు కాస్త మైనస్‌గా మారింది. ఈ పరిణామాల నేపథ్యంలో టీడీపీ వీడే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాదు 2024 ఎన్నికల్లో టికెట్ కేటాయింపుపైనా ఎలాంటి హామీ ఇవ్వకపోవడంతో వంగవీటి రాధా పార్టీ మారేందుకు డిసైడ్ అయ్యారనే ప్రచారం జరుగుతుంది. అయితే వంగవీటి రాధాను వైసీపీలోకి తీసుకురావాలని అటు మాజీమంత్రి కొడాలి నాని ఇటు జనసేనలోకి తీసుకురావాలని పోతిన వెంకట మహేశ్ ప్రయత్నాలు చేస్తున్నారు. మరి రాధా ఏ పార్టీలో చేరతారు?. ఎక్కడ నుంచి పోటీ చేస్తారు అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది.2024 ఎన్నికలను అన్ని రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం, జనసేన పార్టీలు గెలుపుపై వ్యూహరచన చేస్తున్నాయి. ఎట్టి పరిస్థితుల్లో గెలుపొందాలనే లక్ష్యంతో అడుగులు వేస్తున్నాయి. ముఖ్యంగా కాపు సామాజిక వర్గం ఓటర్లను ఆకట్టుకునేందుకు ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నాయి. ఇందులో భాగంగా కాపుల ఆరాధ్యదైవంగా భావించే వంగవీటి మోహనరంగా జపం చేస్తున్నారు. వంగవీటి మోహనరంగాను జపిస్తూకాపు సామాజిక వర్గం ఓట్లను కొల్లగొట్టాలని ఏ పార్టీకి ఆ పార్టీ పావులు కదుపుతున్నాయి. ఇలాంటి తరుణంలో వంగవీటి రాధా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రంగా అభిమానులంతా ఏకం కావాలని, సామాజిక, రాజకీయ రంగాల్లో ఐక్యమత్యంగా ఉండాలని పిలుపునివ్వడంతో ఆయన పార్టీ మారతారంటూ సంకేతాలు కనిపిస్తున్నాయి. ఖచ్చితంగా వచ్చే ఎన్నికల్లో పవన్ కళ్యాణ్‌కు పట్టం కట్టాలనే కాపు సామాజిక వర్గంలోని కీలక నేతలు పట్టుదలతో ఉన్నారు.వైసీపీలోని కాపు సామాజిక వర్గం మినహా మిగిలిన వారంతా పవన్ కళ్యాణ్‌కు ఈసారి అవకాశం ఇవ్వాలని జనసేన అభ్యర్థులను గెలిపించుకునేందుకు సర్వశక్తులా ఒడ్డాలని నిర్ణయించుకుంటున్నారు. ఇందులో భాగంగా పవన్ కల్యాణ్ కులాల ఐక్యతారాగం పాడుతున్నారు. పవన్ కల్యాణ్‌కు ఊతమిచ్చేలా వంగవీటి రాధా జనసేనలో చేరతారనే ప్రచారం జరుగుతుంది. కాపు సామాజిక వర్గానికి చెందిన వంగవీటి రాధా మెగా ఫ్యామిలీ పట్ల విధేయతగా ఉంటారు. మెగాస్టార్ చిరంజీవి పార్టీ పెట్టినప్పుడు కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పేసి ఆ పార్టీలో చేరారు. అయితే ఇప్పుడు జనసేన పార్టీలో చేరతారనే ప్రచారం జరుగుతుంది. 2019 ఎన్నికల అనంతరం పలు సందర్భాల్లో వంగవీటి రాధాతో జనసేన ముఖ్యనేతలు భేటీ అయిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాలను పరిశీలిస్తే వంగవీటి రాధా జనసేనలో చేరినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదనే గుసగుసలు వినిపిస్తున్నాయి.భవిష్యత్తులో వంగవీటి మోహన రంగా అభిమానులంతా ఏకం కావాలని వంగవీటి రాధా పిలుపునిచ్చారు. కుల మతాలకు అతీతంగా రంగా అభిమానులు ఏకం కావాలని, సామాజిక, రాజకీయ రంగాల్లో ఐకమత్యంగా ఉండాల్సిన అవసరం ఉందని రాధా పిలుపునిచ్చారు. రంగా పేరు చెప్పుకొని కొందరు నాయకులు రాజకీయాల్లో ఉన్నత స్థానానికి ఎదిగారని, ఇప్పుడు వారు పట్టించుకోవట్లేదని చెప్పారు. రంగా పేరు చెప్పుకొంటోన్న పాలకులు ఆయన పేరును ఈ జిల్లాకు ఎందుకు పెట్టలేదంటూ వంగవీటి రాధా పెదవి విరిచారు.వంగవీటి రాధాకృష్ణ కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించారు. 2004 అసెంబ్లీ ఎన్నికల్లో విజయవాడ తూర్పు నియోజకవర్గం నుండి పోటీ చేసి గెలుపొందారు. అయితే 2008లో మెగాస్టార్ చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీలో చేరారు. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లాది విష్ణు చేతిలో ఓటమి పాలయ్యారు. ప్రజారాజ్యం పార్టీ కాంగ్రెస్ విలీనం అవ్వడంతో కొన్నాళ్లు సైలెంట్ అయ్యారు. అయితే 2014 ఎన్నికల ముందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం అదే ఏడాది జరిగిన ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి టీడీపీ అభ్యర్థి గద్దె రామ్మోహన్ రావు చేతిలో ఓడిపోయారు. అనంతరం 2015లో వైసీపీ విజయవాడ నగర అధ్యక్షుడిగా పని చేశారు. అనంతరం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఇన్‌చార్జిగా పని చేశారు. అయితే 2019 ఎన్నికల్లో విజయవాడ తూర్పు నియోజకవర్గం టికెట్ దక్కకపోవడంతో వైసీపీకి దూరమయ్యారు. అనంతరం 2019లో వైసీపీని వీడి టీడీపీలో చేరారు. టీడీపీ స్టార్ కాంపైనర్‌గా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సంగతి తెలిసిందే.

## రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చిన బీఆర్ఎస్

**హైదరాబాద్**

బుధవారం తెలంగాణవ్యాప్తంగా ఆందోళనలకు భారత రాష్ట్ర సమితి సన్నద్ధమయింది. ఉచిత విద్యుత్ అవసరం లేదన్న కాంగ్రెస్ ప్రకటనపై బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. హస్తం పార్టీ ప్రకటనను నిరసిస్తూ గ్రామాల్లో కాంగ్రెస్ దిష్టిబొమ్మల దహనానికి పిలుపునిచ్చింది బీఆర్ఎస్. ఉచిత విద్యుత్ను రద్దు చేయాలన్న కాంగ్రెస్ ఆలోచన దుర్మార్గమని మండిపడ్డారు మంత్రి కేటీఆర్. కాంగ్రెస్ మళ్లీ రైతు వ్యతిరేక విధానాలు బయటపెట్టిందని ఆరోపించారు. కాంగ్రెస్ నిర్ణయాన్ని రైతులు వ్యతిరేకించాలని మంత్రి కేటీఆర్ కోరారు. గతంలో కూడా విద్యుత్ ఇవ్వకుండా రైతులను గోసపెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదన్నారు మంత్రి కేటీఆర్. ఈ మేరకు కాంగ్రెస్ విధానాలపై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేపట్టాలని పిలుపునిచ్చారు.
టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అమెరికా పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ ఎన్ఆర్ఐలు ఏర్పాటు చేసిన సమావేశంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు 8 గంటల ఉచిత విద్యుత్ చాలన్నారు. 24 గంటల విద్యుత్ అవసరం లేదంటూ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ మండిపడుతోంది. రాష్ట్రంలో ఉచిత విద్యుత్తు అవసరం లేదంటూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చేసిన ప్రకటన నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ వ్యవసాయ రైతు వ్యతిరేక ఆలోచనా విధానానికి వ్యతిరేకంగా ఈరోజు, రేపు తెలంగాణ వ్యాప్తంగా నిరసనలకు భారత రాష్ట్ర సమితి పిలుపునిచ్చింది. ఉచిత విద్యుత్ కార్యక్రమాన్ని రద్దు చేయాలన్న దుర్మార్గపు ఆలోచన కాంగ్రెస్ పార్టీదని ప్రజలకు వివరించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది.

## బద్వేలు తెలుగుదేశం పార్టీలో టికెట్ల కోసం పోటాపోటీ

**నారా లోకేష్ పాదయాత్ర**

**విజయవంతం కావడంతో పెరిగిన పోటీ**

**పాదయాత్ర తర్వాత తెలుగుదేశం**

**పార్టీలో పెరిగిన జోషt**

**బద్వేలు**

బద్వేలు తెలుగుదేశం పార్టీలో అసెంబ్లీ టికెట్ కోసం పోటాపోటీ ఏర్పడింది. ఈసారి తప్పక అధికారంలోకి తెలుగుదేశం పార్టీ వస్తుందని పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు భరోసా ఇవ్వడంతో ఇప్పుడు తెలుగుదేశం పార్టీలో ఎక్కడలేని ఉత్సాహం ఏర్పడింది. అంతేగాక బద్వేలు నియోజక వర్గంలో పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర ఊహించని విధంగా విజయవంతం కావడంతో తెలుగుదేశం పార్టీలో గతంలో ఎప్పుడు లేని విధంగా ఫుల్ జోష్ వచ్చిందని చెప్పాలి. బద్వేలు తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ టికెట్ కోసం పలువురు పోటీ పడుతున్నారు స్థానిక అధినాయకత్వాన్ని ప్రసన్నం చేసుకునేందుకు పలు తిప్పలు పడుతున్నారు. అందుతున్న సమాచారం మేరకు ఇప్పటికే 6 మంది టికెట్ల కోసం పోటీ పడుతున్నారు. వీరిలో ఇద్దరు వ్యక్తులు దాదాపు 6 కోట్ల రూపాయల మేరకు ఖర్చు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. బద్వేల్ అసెంబ్లీ రిజర్వు అయిన తర్వాత ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీ గెలవలేదు. వచ్చే ఎన్నికల్లో తప్పక విజయం సాధిస్తామని ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ధీమా కనబరుస్తున్నారు.

## కమాన్ పూర్ లో సిద్దిపల్లె పంచాయతీ భవన నిర్మాణ పనులు నిలిపివేయాలని ధర్నా..!

**తహసీల్దార్, ఎంపిడివోలకు వినతి పత్రాలు**

**అందజేత**

**ధర్నా కార్యక్రమాన్ని విరామయింపజేసిన**

**పోలీసులు**

**కమాన్ పూర్**



కమాన్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూమిలో సిద్దిపల్లె గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ.. కమాన్ పూర్ అఖిల పక్షం ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ.. కమాన్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 744 లోని ప్రభుత్వ భూమిలో సిద్దిపల్లె గ్రామ పంచాయతీ భవన నిర్మాణం ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణ పనులు ప్రారంభించారని ఆరోపించారు. ఇప్పటికే ఆ ప్రభుత్వ భూమిలో ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణం కోసం కమాన్ పూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసిందన్నారు. కమాన్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఇతర గ్రామాలకు సంబంధించిన నిర్మాణాలు చేపట్టవద్దని డిమాండ్ చేశారు. అధికారుల ప్రోత్సాహంతోనే ఇక్కడ భవన నిర్మాణం పనులు ప్రారంభించారని ఆరోపించారు. మా గ్రామ అవసరాల కోసం మా గ్రామంలోని ప్రభుత్వ భూములను వినియోగించుకుంటామని ఇతర గ్రామ అవసరాలకు కేటాయిస్తే సహించేది లేదని లేదన్నారు. భవన నిర్మాణం పనులు కొనసాగిస్తే అడ్డుకుంటామని, పెద్దఎత్తున కమాన్ పూర్ గ్రామ ప్రజలంతా ఆందోళన కార్యక్రమాలు చేపట్టావల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్ దత్తు ప్రసాద్ కు, ఎంపిడివో విజయ్ కుమార్ కు కమాన్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూమిలో సిద్దిపల్లె గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు చేపట్టకుండా నిలిపివేయాలని వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిన్ రెడ్డి కిషన్ రెడ్డి ఎంపీటీసకోలేటి చంద్రశేఖర్ రంగు సత్యం జంగేపల్లి అజయ్ గడపకృష్ణమూర్తి నల్లవెల్లి శంకర్ కుక్క చంద్రమౌళిపొన్నం నవీన్ పటేల్ కాస రవి కమ్మగొని అనిల్ గాండ్ల మోహన్ గచ్చిగంటి అజయ్ మల్యాల తిరుపతి మచగిరి రాము ఇక్బాల్ అమీర్ ఖాన్ నక్క శంకర్ అఖిల పక్షం నాయకులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి కోటి నష్టపరిహారం

**కమాన్ పూర్**

గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రాణహాని జరిగితే కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలి అనిబీఎస్పీ పార్టీ ఇంచార్జ్ గోలివాడ ప్రసన్న కుమార్ డిమాండ్ చేశారుపాలకుర్తి మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న నిరాహార దీక్షకు మద్దతు ప్రకటించారు. బీఎస్పీ పార్టీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ గోలివాడ ప్రసన్న కుమార్. ఈ సందర్భంగా గోలివాడ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ " గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేస్తున్న పోరాటానికి బీఎస్పీ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని, గ్రామ పంచాయతీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, ప్రాణహాని జరిగితే కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించి, వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, పనిభారం మోపుతున్న మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనం ?.19,500/- అమలు చేయాలని, వారికి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, రాబోవు ఎన్నికల తర్వాత బీఎస్పీ పార్టీ గ్రామ పంచాయతీ కార్మికులను పర్మనెంట్ చేస్తామని బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, సీయం అభ్యర్థి డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ప్రకటన చేశారని " అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ పాలకుర్తి మండల నాయకులు బోరె శ్రీనివాస్, చిలుక రాంమూర్తి, అశోక్, లక్ష్మణ్, లతో పాటు పాలకుర్తి మండల గ్రామ పంచాయతీ వర్కర్స్ అధ్యక్షులు మారపెల్లి సాంబయ్య, ప్రధాన కార్యదర్శి మహంకాళి ఆనంద్, కట్ల స్వామి, బూడిద రామస్వామి, మేరుగు మల్లేష్, కర్రావుల కిష్టయ్య, మంథని శేఖర్, సంపంగి అంజలి , మాట్ల స్వరూప, యండి.రఫీక్, లతో పాటు అధిక సంఖ్యలో గ్రామ పంచాయతీ సిబ్బంది, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణలో రెండో నగరంగా కరీంనగర్


**మంత్రి గంగుల కమలాకర్**

**కరీంనగర్**



కరీంనగర్ అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ లోని 18వ డివిజన్ లోని రేకుర్తి వెంకటేశ్వర కాలనీలో మంగళవారం రూ.1.90 కోట్ల పలు అభివృద్ధి పనులకు నగర మేయర్ యాదగిరి సునీల్ రావుతో కలిసి మంత్రి భూమి పూజ చేశారు. డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించిన మంత్రికి డివిజన్ వాసులు శాలువాతో సత్కరించారు.ఈ సందర్బంగా మంత్రి గంగుల మాట్లాడుతూ.. తెలంగాణలో కరీంనగర్ ను రాష్ట్రంలో రెండో నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. నగర పాలక సంస్థలో విలీనమైన డివిజన్ల అభివృద్ధికి కృషి చేస్తుందని వెల్లడించారు. రేకుర్తి గ్రామ పంచాయితీగా ఉన్నప్పుడు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. రేకుర్తి 18, 19 డివిజన్ల అభివృద్ధికి అత్యధికంగా నిధులు కేటాయించామని తెలిపారు. పనులు పురోగతిలో ఉన్నాయని వెల్లడించారు. ప్రారంభించిన పనులన్నీ నెల రోజుల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు.కరీంనగర్ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సుధగుని మాధవి కృష్ణ గౌడ్, ఏదుల్ల రాజశేఖర్ కార్పొరేటర్లు, వి.రాజేందర్ రావు, భూమాగౌడ్, జంగిలి సాగర్, దీండిగాల మహేష్, గుగ్గిళ్ల శ్రీనివాస్, తుల బాలయ్య, బీఆర్ఎస నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీద్, నరేష్ డివిజన్ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్‌లో జూపల్లి రోడ్‌షో



**నాగర్ కర్నూలు**

మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు రోడ్ షో నిర్వహించారు. మంగళవారం ఉదయం భారీ కాన్వాయ్‌తో హైదరాబాద్ నుంచి కొల్లాపూర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 20 న జరిగే బహిరంగ సభాస్థలి పరిశీలన కోసం వచ్చినట్టు తెలిసింది ఈ సందర్భంగా జూపల్లి మీడియాతో మాట్లాడుతూ... ఈనెల 20 న కొల్లాపూర్‌లో రెండు లక్షల మందితో పాలమూరు ప్రజాభేరి బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభకు ప్రముఖ నాయకులు, ప్రియాంక గాంధీ రానున్నట్లు చెప్పారు. తెలంగాణలో జరుగుతున్న అవినీతి, రాక్షస, నియంతృత్వ పాలనకు చమర గీతం పాడాలన్నారు. ఆస్తులు.. పుస్తెలు అమ్ముకొని చదువుకున్న వారు ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా మిగిలారన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని.. తెలంగాణ ప్రజానీకం కాంగ్రెస్‌కు బహుమానం ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రం ఇవ్వకపోతే కేసీఆర్ సీఎం అయ్యే వారా అంటూ జూపల్లి కృష్ణరావు ప్రశ్నించారు.

## బ్రతికినంతా కాలం కేసీఆర్ తోనే



**మోత్కుపల్లి నర్సింహులు**

**యాదాద్రి**

యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామిని పుట్టిన రోజు సందర్భంగా మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
తరువాత అయన మీడియాతో మాట్లాడారు. పుట్టిన రోజు సందర్భంగా లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను. 30 సంత్సరకాలంగా 6సార్లు ఎమ్మెల్యేగా ప్రతీ ఇంటిలో నేను ఉన్నా. నరసింహులు మాట ఇస్తే నూటికి నూరుశాతం పని పూర్తి అవుతుంది. ప్రజలలో నాయకుడికి ఎప్పుడు ఓటమి ఉండదు. ఎన్టీఆర్ నా రాజకీయ భవిష్యత్ దేవుడు. దళితుని అయిన నేను అన్ని వర్గాల వారినీ అక్కున చేర్చుకున్నా. పేదొడిని గెలిచిన వాడికి ఓటమి లేదు. ప్రతీ పార్టీ లో నా అభిమానులు ఉన్నారు. యాదాద్రి గర్భగుడి లోకి ప్రవేశం దళితుడిని అయిన నాతోనే. 30 సంత్సరల రాజకీయల్లో కేసు లేకుండా ఉన్న ఏకైక వ్యక్తిని నేను. ప్రతి పక్ష పార్టీ నేతల ప్రేమ పొంది వారితో ఓట్లు వేయించుకున్న వ్యక్తిని నేను. బ్రతికినంత కాలం కేసిఆర్ సారథ్యం లోనే కొనసాగుతా. వచ్చె ఎన్నికలలో బీఅర్ఎస్ దే విజయం. రాబోయే కాలంలో కేసిఆర్ అవకాశం ఇస్తే నా జీవితాన్ని ముగించాలని ఉంది. కేసిఆర్ అవకాశం ఇస్తే ఎక్కడ నుండి అయినా పోటీ చేసి గెలిచే సత్తా నాకు ఉందని అన్నారు.

# కాక రేపుతున్న బీ టీమ్

**హైదరాబాద్, జూలై 11 :**

స్టేట్‌లో ముక్కోణపు పోటీ ఉంటుందని మొన్నటి వరకూ బీఆర్ఎస్ భావించింది. కర్ణాటక ఎన్నికల తర్వాత రాష్ట్రంలో అనూహ్యంగా కాంగ్రెస్ పుంజుకున్నది. తెలంగాణ రాజకీయాల్లో బీ టీమ్ పదం కాకరేపుతోంది. రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ మధ్య తీవ్ర పోటీ ఉంటుందని గ్రహించిన పార్టీలు.. ముందునుంచే అలర్ట్ అయ్యాయి. ఇందులో భాగంగానే తమ ప్రత్యర్థి పక్షాలు రెండూ ఒక్కటేననే ప్రచారం చేస్తున్నాయి. ఈ అంశాన్ని జనంలోకి బలంగా తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈ క్రమంలోనే బీజేపీకి బీఆర్ఎస్ పార్టీ బీ టీమ్ అని ఆరోపిస్తూ కాంగ్రెస్ విస్తృత ప్రచారం చేస్తోంది. బీఆర్ఎస్ బీజేపీకీ బీ టీమ్ అని కాంగ్రెస్.. లేదు లేదు కాంగ్రెస్ కే బీఆర్ఎస్ బీ టీమ్ అని బీజేపీ ఆరోపిస్తోంది. కాంగ్రెస్ నేతలు, బీఆర్ఎస్ నేతలు ఢిల్లీలో రహస్యంగా కలుస్తున్నారని తరుణ్ చుగ్ ఆరోపించారు. మరోవైపు బీజేపీ– బీఆర్ఎస్ ఒక్కటేనంటోంది కాంగ్రెస్. విభజన హామీలపై ప్రశ్నించకుండా పరస్పరం రాజకీయ ప్రయోజనాల కోసం ఇద్దరూ పనిచేస్తున్నారని మండిపడ్డారు మాజీ మంత్రి సీనియర్ నేత పొన్నాల లక్ష్మయ్య. ఇదే ఇప్పుడు కారు పార్టీని కలవర పెడుతున్నది. కాంగ్రెస్ జోష్‌తో బీజేపీ పోటీలో లేకుండా పోతుందనే ఆందోళన ఆ పార్టీలో పట్టుకున్నది. తమకు రాజకీయంగా మేలు జరగాలంటే త్రిముఖ పోటీ ఉండాలని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు. అందుకు బీజేపీకి బూస్టింగ్ ఇచ్చే ప్రోగ్రామ్స్ ఉంటాయని తెలుస్తున్నది. రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతున్నది. ఇది ఒక్కో ప్రాంతంలో ఒక్కో తీరుగా ఉన్నది. అర్బన్ ఏరియాల్లో తీవ్రంగా, రూరల్ ఏరియాలో మధ్యస్తంగా ఉన్నది. ఇంత కాలం బీజేపీ, కాంగ్రెస్‌లు రెండో స్థానం కోసం పోటీ పడ్డాయి. కానీ కర్ణాటక రిజల్ట్ తర్వాత కాంగ్రెస్‌లో జోష్ పెరిగింది. బీజేపీలోకి చేరేందుకు సిద్ధమైన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు హస్తం పార్టీలో చేరారు. దీనికి తోడు కమలం పార్టీలో నెలకొన్న పొలిటికల్ పరిణామాలు కాంగ్రెస్ పార్టీనే బీఆర్ఎస్‌కు ప్రత్యామ్న యమనే చర్చ జరుగుతున్నది. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ద్విముఖ పోటీ ఉంటే కాంగ్రెస్‌కు మైలేజ్ వచ్చే ప్రమాదం ఉన్నదని, అలా కాకుండా పోటీలో బీజేపీ కూడా ఉంటే ప్రభుత్వ వ్యతిరేకత ఓట్లు చీలి తమ విజయానికి ఈజీగా ఉంటుందని బీఆర్ఎస్ లీడర్లు భావిస్తున్నారు. బీఆర్ఎస్ బీ టీమ్‌గా మారిందని కాంగ్రెస్ విమర్శలు చేస్తున్నది. అందుకే రెండు పార్టీల మధ్య పరస్పరం విమర్శలు లేవని గుర్తు చేస్తున్నది. అందులో భాగంగానే ఢిల్లీ లిక్కర్ కేసులో కవిత విచారణ, మంత్రులు, ఎంపీలపై ఈడీ, ఐటీ సోదాలు లేవని ఆరోపిస్తున్నది. ఈనెల 8న వరంగల్‌లో ప్రధాని మోడీ పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వహించే బహిరంగ సభలో ప్రధాని.. కేసీఆర్ పై ఎలాంటి విమర్శలు చేస్తారనేది ఇప్పుడు ఆసక్తిగా మారింది. మోడీ ప్రసంగం తర్వాత కేసీఆర్.. బీజేపీపై రాజకీయ వ్యూహాన్ని మార్చే అవకాశం ఉందనే చర్చ బీఆర్ఎస్ వర్గాల్లో సాగుతున్నది. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో జేడీఎస్ పార్టీ పోటీలో ఉండి ఉంటే, ప్రభుత్వ వ్యతిరేకత ఓటు కాంగ్రెస్, జేడీఎస్ మధ్య చీలి బీజేపీకి ప్లస్ అయ్యేదని లెక్కలు వేస్తున్నారు. ఇక్కడ త్రిముఖ పోటీ కోసం కాంగ్రెస్‌తో పాటు బీజేపీ పోటీలో ఉండే విధంగా సీఎం కేసీఆర్ స్ట్రాటజీ చేంజ్ చేసే అవకాశం ఉన్నదని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు

# త్వరలో 15 వేల టీచర్ పోస్టులు

**హైదరాబాద్, జూలై 11 :**

త్వరలో టెట్ నోటిఫికేషన్ రాబోతుంది. ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేసేందుకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. తెలంగాణలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియ నడుస్తోంది. అయితే డీఎస్సీపై ఇప్పటి వరకు మాత్రం ఎలాంటి అప్డేట్ లేదు. గతేడాది టెట్ పరీక్ష నిర్వహించిన విద్యాశాఖ... వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తుందని అంతా భావించారు. కానీ ఇప్పటి వరకు ప్రకటన జారీ కాలేదు. ఇప్పటికే టెట్ పరీక్ష నిర్వహించి... ఏడాది పూర్తి అయింది. ఈ నేపథ్యంలో మరోసారి టెట్ నోటిఫికేషన్ ఇస్తారా...? నేరుగా డీఎస్సీనే నిర్వహిస్తారా అన్న చర్చ జరుగుతుంది. ఈ క్రమంలో తెలంగాణ మంత్రివర్గ ఉప సంఘం కీలక నిర్ణయం తీసుకుందిరాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేసేందుకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) నిర్వహించాలని మంత్రి వర్గ ఉప సంఘం నిర్ణయించింది. ఫలితంగా మరోసారి టెట్ కోసం ఎదురుచూస్తున్న వారికి తీపి కబురు చెప్పినట్లు అయింది. త్వరలోనే ఇందుకు సంబంధించిన ప్రకటన వచ్చే అవకాశం ఉంది.రాష్ట్ర ఏర్పాటు తర్వాత 2016 మే 22, 2017 జులై 23, 2022 జూన్ 12న టెట్ పరీక్షలు నిర్వహించారు. మరో నెలలో ఏడాది గడుస్తున్నందున మళ్లీ టెట్ జరపాల్సి ఉంటుంది. ఏడాది కాలంలో డీఈడీ, బీఈడీ ఉత్తీర్ణులైన వారు 20వేలకు పైగా ఉంటుంది. గత కొంతకాలంగా మరో టెట్ నిర్వహించిన తర్వాతే డీఎస్సీ పరీక్షను జరపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈసారి నిర్వహించబోయే పరీక్షకు కూడా దాదాపు 3 లక్షల మందికిపైగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలోనే మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం తీసుకుంది. ఎన్‌సీటీఈ నిబంధనల ప్రకారం డీఎడ్, బీఎడ్ పాసైన వారు టెట్‌లో ఉత్తీర్ణులైతేనే ఉపాధ్యాయుల నియామకానికి నిర్వహించే టీఆర్‌టీ పరీక్ష రాయడానికి అర్హులవుతారు. టెట్‌లో వచ్చిన మార్కులకు టీఆర్‌టీ ర్యాంకింగ్‌లో 20 శాతం వెయిటేజీ ఉన్నందున టెట్‌లో అత్యధిక మార్కులు దక్కించుకోవడానికి అభ్యర్థులు పోటీపడుతుంటారు. టెట్ లో అర్హత లేకపోతే ఈ పరీక్షలకు హాజరుకాలేరు. పైగా టెట్ ఉత్తీర్ణత లేకపోతే ప్రైవేటు పాఠశాలల్లో కూడా బోధన చేయడానికి వీలుండదు. రాష్ట్రంలో స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ పోస్టులు 13 వేల వరకు ఖాళీగా ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. టీచర్ల హేతుబద్ధీకరణనేపథ్యంలో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. దాదాపు 15 వేల వరకు టీచర్ ఉద్యోగాలకు సంబంధించి టీఆర్టీ నోటిఫికేషన్ రావొచ్చు. అయితే దీనిపై ఇప్పటికే పలుమార్లు ప్రకటనలు వచ్చినప్పటికీ? నోటిఫికేషన్లు జారీ కాలేదు. నిరుద్యోగులు కూడా భారీ సంఖ్యలో టీఆర్టీ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారు.

# నకిలీకి అడ్డాగా మారిన హైదరాబాద్

**అల్లం వెల్లుల్లి తయారీ కేంద్రపై దాడి**

**కుళ్లిన పదార్థాల గుర్తింపు**

**హైదరాబాద్**

కల్తీ.. నాణ్యత అన్నది ప్యాకింగ్లోనే.. లోపలంతా నకిలీ. ఐస్క్రీమ్స్, చాక్లెట్స్, కేక్స్.. అల్లం. ఇలా నాణ్యత లేని ఆహార పదార్థాల తయారీ జనం ప్రాణాలతో చెలగాటమాడుతోంది. నాసి రకం ఆహార పదార్థాలు తయారుచేస్తున్న కేటుగాళ్లు మన ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్నారు. పోలీసుల తనిఖీల్లో వెలుగుచూస్తున్న నిజాలు మనల్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. మార్గెట్లో దొరికేవి ఏవి నకిలీవో, ఏవి అసలివో తెలుసుకోలేక జనం హైరానా పడుతున్నారు. నేతి బీరకాయలో నెయ్యి ఉండదు అనేది ఎంత వాస్తవమో మార్కెట్లో దొరికే అల్లం వెల్లుల్లి పేస్టులో కూడా అల్లం ఉండదనేది అంతే వాస్తవం అని తాజా దాడుల్లో తేటతెల్లమైంది. రుచి, వాసన కోసం రకరకాల కెమికల్స్ కలుపుతున్నారు తయారీదారులు. మార్కెట్లో కుళ్లిపోయిన అల్లం వెల్లుల్లిని తీసుకొచ్చి రకరకాల రసాయనాలు కలిపి రుచిగా మారుస్తున్నారు. ముఖ్యంగా గత కొంతకాలంగా నకిలీ వస్తువులకు హైదరాబాద్ అడ్డాగా మారింది. అలాంటి అల్లం వెల్లుల్లి తయారీ కేంద్రంపై అత్తాపూర్ పోలీసులు దాడులు చేశారు. 44 ఏళ్ల జావేద్ 2 సంవత్సరాలుగా అదే ఇంట్లో అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్నాడు. అల్లం బదులు ఎక్కువ కాలం నిలువ ఉండేందుకు ఎసిటిక్ యాసిడ్ మిక్స్ చేసి కోహినూర్ బ్రాండ్తో కల్తీ పేస్ట్ తయారు చేస్తున్నాడు జావేద్. విషయం తెలుసుకున్న పోలీసులు దాడులు నిర్వహించారు. ప్రతినిధి అక్కడికి వెళ్లినప్పుడు మురుగువాసనతో కుళ్లిపోయిన వెల్లుల్లి బస్తాలు దర్శనమిచ్చాయి. వీటిని పేస్టా మార్చి అందులో అల్లంకి బదులు ఎసిటిక్ యాసిడ్ మిక్స్ చేసి మార్కెట్లోకి సప్లై చేస్తున్నాడు. ఈ తయారీ కేంద్రానికి ఎలాంటి అనుమతులు, ఫుడ్ సేఫ్టీ పర్మిషన్లు లేవని పోలీసులు చెబుతున్నారు. ఇలాంటివి రుచి, వాసనకు మంచిగా అనిపించినా కడుపులోకి వెళ్తే మాత్రం విషంతో సమానం అంటున్నారు వైద్యులు. ఇలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండకపోతే ప్రమాదాన్ని కొని తెచ్చుకోవడమే అని హెచ్చరిస్తున్నారు.

# పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను ఖండించిన రంగనాధరాజు

**ఆచంట**

జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వాలంటీర్ల పై చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి ఎమ్మెల్యే శ్రీ రంగనాధ రాజు ఖండించారు. మహిళలు అదృశ్యానికి కారణం వాలంటీర్లే కారణమనడం సిగ్గుచేటు అన్నారు. వాలంటీర్ల ద్వారా వితంతువుల వివరాలు సేకరించలేదు. అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు..అందుతున్నాయా లేదా అని మాత్రమే వివరాలు సేకరిస్తారు అని వాలంటీర్లు వలన మహిళలు ఎక్కడైనా కనపడడం లేదని సమస్య మీ దృష్టికి వచ్చిందా..ఒంటరి మహిళలు మీకు అంత లోకువా అని ప్రశ్నించారు. మహిళలను ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నారు అనడం దురదృష్టకరం. వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత ఇలాంటివి జరిగిన దాఖలాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. వాలంటీర్లు గురించి తప్పుడు మాటలు మాట్లాడుతున్నారు. కరోనా సమయములో ప్రాణాలకు సైతం లెక్క చేయకుండా ఫీవర్ సర్వే చేసి ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేశారు ఇటువంటి వ్యాఖ్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలి అటువంటి లిస్టు ఉంటే ప్రజలకు చూపించండి అని వాలంటీర్ లు అందరూ చాలా ఇబ్బంది పడుతున్నారు. ప్రజలకు ఇంత సేవ చేస్తుంటే ప్రతిపక్షాలు ఇటువంటి దుష్ప్రచారం బాధాకరమని అయన అన్నారు.

# ఘనంగా ఎంపీ బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**చొప్పదండి**



కరీంనగర్ ఎంపీ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు గంగాధర మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో మధురానగర్ చౌరస్తాలో ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బిజెపి నాయకులు, అభిమానుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బీజేపీకి బండి సంజయ్ కు అనుకూలంగా నినాదాలు చేశారు. అనంతరం బీజేపీ జిల్లా కోశాధికారి వైద రామానుజం, చొప్పదండి నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్ కుమార్ లు మాట్లాడుతూ బండి సంజయ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు గా ఉన్న సమయంలో పట్టణం నుండి పల్లె వరకు బీజేపీ పార్టీ ప్రతిష్టను పెంచి పార్టీ బలోపేతానికి కృషి చేశారని తెలిపారు. మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని కోరుతూ బండి సంజయ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గం బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్ కుమార్,జిల్లా కోశాధికారి వైద రామానుజం, మండల అధ్యక్షులు కోల అశోక్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవల్లి శశిధర్ రెడ్డి, మోతె శ్రీహరి రెడ్డి బీజేవైఎం కార్యవర్గ సభ్యులు, మండల ప్రధాన కార్యదర్శులు పంజాల ప్రశాంత్ గౌడ్,రేండ్లశ్రీనివాస్,జిల్లా చేనేత సెల్ జాయింట్ కన్వీనర్ శ్రీపతి రాజేంద్రప్రసాద్, కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు పెంచాల రాములు, మండల కార్యదర్శి బైరి ప్రభాకర్ రెడ్డి,బీజేవైఎం మండల అధ్యక్షులు తుమ్ కరుణాకర్,తాళ్ల రాజశేఖర్ దళిత మోర్చా మండల అధ్యక్షులు, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి దయ్యాల ప్రణయ్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు రోడ్ల అనిల్ రెడ్డి,ఆకుల మనోహర్ పటేల్,కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి కుమార్,కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు కట్ల శ్రీనివాస్,బూత్ అధ్యక్షులు పరుశురాం,సుధాకర్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల అభివృద్ధి జగన్ కే సాధ్యం

**జగనన్న సురక్షలో 11 రకాల**

**ద్రుపత్రాలు ఉచితం**

**దేశానికి ఆంధ్రప్రదేశ్ సంక్షేమ**

**పథకాలు ఆదర్శం-ఆర్థర్**

**నందికొట్కూర్**



పేదల అభ్యున్నతికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన కృషి ఫలితమే పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పెట్టడం వరం లాంటిది అని నందికొట్కూరు శాసనసభ్యులు తోగూరు ఆర్థర్ అన్నారు. మంగళవారం నందికొట్కూరు మండల పరిధిలోని దామగట్ల గ్రామ సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం గ్రామ సర్పంచ్ మాధవరం సుశీలమ్మ అధ్యక్షతన జరిగింది. జగనన్న సురక్ష కార్యక్రమ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఆర్థర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు ఎమ్మెల్యేలను ,అధికారులను గడపగడప కు ముఖ్యమంత్రి పంపడం జరుగుతుం దన్నారు. ఇదే కాకుండా జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలు కార్యాలయాల చుట్టూ ప్రజలు సర్టిఫికెట్ల కొరకు తిరగకుండా ఉండేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సచివాలయ పరిధిలో విద్యార్థులు, వికలాంగులు లతోపాటు వివిధ రకాలైన 11 ధ్రువపత్రాలను ఉచితంగా ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. గడపగడప కార్యక్రమంలో ఎమ్మెల్యేల దృష్టికి వచ్చిన సమస్యలను అధికారులు అక్కడికక్కడే పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలు పక్షాన నిలబడి పేదల సంక్షేమం కోసం అహర్నిశలు విచ్చేస్తున్న వ్యక్తి అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన విధంగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశం యావత్తు ఆంధ్ర ప్రదేశ్ వైపు చూసే విధంగా తయారు చేశారన్నారు. ఈ సందర్భంగా మండల స్థాయి అధికారుల ద్వారా మంజూరు చేసే దృక్పత్రాల కొరకు గ్రామంలోని వాలంటీర్లు గడప వద్దకే వచ్చి అవసరమున్న సర్టిఫికెట్లను సచివాలయం ద్వారా తయారు చేయించి ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ ఎం రాజశేఖర్ బాబు ,ఎంపీడీవో శోభారాణి, ఏవో షేక్షావలి, డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ, వీఆర్వో రంగన్న, వెటర్నరీ అధికారి డాక్టర్ నిర్మల, ఉప సర్పంచ్ యేసు రత్నం, వైసిపి నాయకులు మాధవరం పాల రత్నం, రిటైర్డ్ ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ యేసురత్నం, వేల్పుల నాగన్న, హుస్సేనయ్య, సచివాలయ సిబ్బంది తో పాటు ముచ్చుమరి ఎస్సై నాగార్జున ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు బందోబస్తు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే ఆర్థర్ చేతుల మీదుగా వివిధ రకాలైన 11 ద్రుపత్రాలను అర్హులకు అందజేశారు. అనంతరం కార్యక్రమానికి నందికొట్కూరు మండల పరిషత్ అధ్యక్షుడు మురళి కృష్ణారెడ్డి, మండల జేఏసీ కన్వీనర్ ఓంకార్ రెడ్డి, మండల ఉపాధ్యక్షు రాలు పబ్బతి జ్యోతి రవికుమార్. తదితరులు పాల్గొన్నారు.

# చోరీ కేసులను చేధించిన పోలీసులు

**లక్షల్లో నగదు, బంగారు నగల**

**స్వాధీనం**

**విలేకరుల సమావేశంలో సీపీ రెమ**

**రాజేశ్వరి**

**పెద్దపల్లి**




లక్షల్లో నగదు, బంగారు నగల స్వాధీనం చోరీ కేసులను పోలీసులు చేధించారు. తాళం వేసి ఉన్న ఇండ్లలో ఎనిమిది చోరీలకు పాల్పడిన దొంగను సుల్తానా బాద్ సర్కిల్ పోలీసులు అరెస్టు చేసారు. 12.11 లక్షల రూపాయల నగదు, 102 గ్రాముల బంగారం, 945 గ్రాముల వెండి స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం పెద్దపల్లి డిసిపి కార్యా లయంలో రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి నిందితుని వివరాలు వెల్లడించారు. పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ కు చెందిన జెట్ పట్ పవన్ 2022 లో మైనర్ బాలికను ప్రేమ పేరుతో కిడ్నాప్ చేసిన విషయంలో చెన్నూరు, బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు కావడంతో పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపించారు. ఆ సమయంలో పవన్ జైల్లో ఉన్న మిగతా ఖైదీలతో దొంగతనాలు సులువుగా ఎలా చేయాలో తెలుసుకున్నాడన్నారు. జైలు నుంచి విడుదలైన తర్వాత పగటి పూట తాళం వేసిన ఇండ్లను పరిశీలించి రాత్రిపూట తాళాలు పగలగొట్టి చోరీలకు పాల్పడుతుండే వాడని, నిందితుడు పవన్ సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు, కాల్వ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదు, పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ఇంట్లో చోరీకి చేశాడన్నారు. ఈనెల 5వ తేదీన సుల్తానాబాద్ మండలం అల్లిపూర్ గ్రామంలో తాళం వేసి ఉన్న రావుల మల్లయ్య ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లో ఉన్న 11 లక్షల రూపాయల నగదు, 25 తులాల వెండి, ఆరున్నర తులాల బంగారం అపహరించుకొని వెళ్లాడన్నారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు బృందాలుగా విడిపోయి దర్యాప్తు చేస్తున్న క్రమంలో మంగళవారం ఉదయం కాల్వ శ్రీరాంపూర్ లో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా తిరుగుతున్న పవన్ ను అదుపులోకి తీసుకొని విచారించగా చోరీల విషయం బయటపడింద న్నారు. అతని వద్ద నుండి నగదు, బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రజలు విలువైన ఆభరణాలు, ఎక్కువ మొత్తంలో నగదు ఇళ్లలో ఉంచుకోరాద న్నారు. తాళం వేసి ఊర్లకు వెళ్తున్న సమయంలో సంబంధిత పోలీస్ స్టేషన్లకు సమాచారం అందించాలన్నారు. చోరీల కేసులను చేదించిన సుల్తానాబాద్ సిఐ జగదీష్, కాల్వ శ్రీరాంపూర్, సుల్తానాబాద్ ఎస్సైలు శ్రీనివాస్, విజయేందర్, అశోక్ రెడ్డి, ఏఎస్ఐ తిరుపతి, రఘు, సిబ్బంది రమేష్ రాజేష్, రమేష్ లను అభినందించి నగదు రివార్డ్ లను అందజేశారు. ఈ సమావేశంలో పెద్దపల్లి డిసిపి వైభవ్, ఏసిపి మహేష్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతులపై రేవంత్ కండ్ల మంట

## మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

**హైదరాబాద్, జూలై 11**

వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంట్ సరఫరాపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రైతుల ఆర్థిక పురోభివృద్ధి నచ్చని రేవంత్ రెడ్డికి ఎంత కండ్ల మంట ఉందో అర్థమవుతుందన్నారు. సీఎం కేసీఆర్ రైతులకు కొండంత అండగా నిలిచి అన్ని విధాలుగా ఆదుకుంటుంటే, కాంగ్రెస్ పార్టీ మాత్రం రైతుల పొట్టగొట్టేందుకు చూస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ , టీడీపీ పాలనలో కరెంట్ లేక రైతులు అరిగోస పడ్డారని, స్వరాష్ట్రంలో పుష్కలంగా సాగునీరు, నాణ్యమైన నిరంతర కరెంట్ సరఫరాతో ఆర్థికంగా ఎదుగుతున్న రైతులను మళ్ళీ చీకట్లోకి నెట్టేసే కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలను ప్రజలు తిప్పికొడతారని హెచ్చరించారు. మొదటి నుంచి కాంగ్రెస్ కు రైతులంటే చిన్నచూపని, మొన్న ధరణి వద్దన్నారని, ఇప్పుడు వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ సరఫరా సరిపోతుందని చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే ... కాంగ్రెస్ రైతు వ్యతిరేఖ పార్టీ అని అర్థమవుతుందని వ్యాఖ్యనించారు. ఇప్పుడు ధరణి వద్దని, వ్యవసాయానికి 3 గంటల కరెంట్ చాలు అన్న రేవంత్ రెడ్డి రేపు రైతుబంధు, రైతు బీమా కూడా వద్దంటారని ధ్వజమెత్తారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ది చెప్పి బంగాళఖాతంలో కలపాలని తెలంగాణ రైతాంగానికి పిలుపునిచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రైతాంగం నిరసనలు చేపట్టాలని మంత్రి అల్లోల పిలుపుకాంగ్రెస్ పార్టీ వ్యవసాయ రైతు వ్యతిరేక ఆలోచనా విధానానికి వ్యతిరేకంగా ఇవాళ, రేపు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రైతాంగం, ప్రజలకు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మల దహన కార్యక్రమాలను చేపట్టాలని కోరారు.

# వలంటీర్ వ్యవస్థపై పవన్ కల్యాణ్ కామెంట్స్‌పై రాష్ట్రంలో రచ్చ రచ్చ

**అమరావతి జూలై 11**

ఏపీ వలంటీర్ వ్యవస్థపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన కామెంట్స్‌పై రాష్ట్రంలో రచ్చ రచ్చ అవుతోంది. పవన్ వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబడుతూ నిరసనలు, ఆందోళనలు, దిష్టిబొమ్మలు దగ్ధం చేస్తూ వైసీపీ కార్యకర్తలు, వలంటీర్లు రోడ్డుపైకొచ్చారు. అంతేకాదు ఏపీ మహిళా కమిషన్ కూడా సేనానికి నోటీసులిచ్చింది. పది రోజులు పవన్ చేసిన వ్యాఖ్యలపై స్వయంగా వచ్చి వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది. ఈ వివాదం ఈ రేంజ్‌లో నడుస్తుండగానే అదే ఏలూరులోనే పవన్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. వలంటీర్ వ్యవస్థపై సోమవారం నాడు పవన్ సుదీర్ఘంగా మాట్లాడారు.'వలంటీర్ వ్యవస్థ చాలా భయంకరమైన వ్యవస్థ. వలంటీర్లకు 5 వేలు ఇచ్చి ఇంట్లో దూరే అవకాశమిచ్చారు. ప్రతి ఇంటి డేటా అంతా వలంటీర్లకి తెలుసు. ఎవరు ఎక్కడికి వెళ్తున్నారో అంతా వాళ్లకి తెలుస్తుంది. ప్రభుత్వ ఉద్దేశం మరోలా ఉండవచ్చు.. సెన్సిటీవ్ ఇన్ఫర్మేషన్ బయటకు వెళ్తే ఎలా?. వలంటీర్ల వ్యవస్థ పట్ల అంతా అప్రమత్తంగా ఉండాలి. దానికి మనం వ్యతిరేకం కాదు.. కానీ ప్రభుత్వానికి మద్దతుగా పనిచేస్తే అంగీకరించవద్దు.. ఏమీ భయపడొద్దు. రేషన్ డిపోల వ్యవస్థకు సమాంతరంగా మొబైల్ డిపోల వ్యవస్థ తీసుకువచ్చారు. ఎప్పుడైనా సీఎం వైఎస్ జగన్ (ఈ వ్యవస్థను పరిశీలించారా..?. ఆడపిల్లలు ఉన్న తల్లిదండ్రులు జాగ్రతగా ఉండాలి. మీ బిడ్డలు క్షేమంగా ఉన్నారా..? లేదా..? చూసుకోవాలి. ఒంటరి, వితంతు, భర్తలతో విడిపోయి ఉంటున్న మహిళలు జాగ్రతగా..? ఉన్నారా.. లేదా..? అనేది గ్రామాల్లో ఉండే జనసేన వీర మహిళలు ఒక కంటితో గమనించాలి. దెందులూరు నియోజకవర్గం నుంచి ఈ కార్యక్రమం మనం ప్రారంభిద్దాం. ప్రతీ రాజకీయ మద్ధతుదారుడు మహిళల భద్రతపై దృష్టిపెట్టాలి. వలంటీర్లు వైసీపీకి పనిచేస్తున్నారో లేదో దృష్టిపెట్టాలి. వలంటీర్లకు అవసరమైన సమాచారం మాత్రమే ఇవ్వండి.. అనవసరంగా సమాచారం ఇవ్వవద్దు. సమాంతర రాజకీయ వ్యవస్థ, పోలీస్ వ్యవస్థ, పరిపాలన వ్యవస్థ ఉండడానికే జగన్ ఈ వ్యవస్థను డిజైన్ చేశారు. ఇదంతా ప్రజలను నియంత్రించడానికే.. వలంటీర్ల వ్యవస్థను సరిగ్గా చూడకపోతే, భవిష్యత్తులో అది ఒక ఐఏఎస్ వ్యవస్థలా అవుతుంది. పులివెందుల ఒకప్పుడు సరస్వతి నిలయం. అటువంటి దానిని ఫ్యాక్షన్ నిలయంగా మార్చారు. ఫ్యాక్షన్ సంస్కృతిని మార్చి పులివెందులను మళ్లీ సరస్వతి నిలయంగా మార్చుదాం' అని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. ఏపీలో 29వేల మంది మహిళలు అదృశ్యమయ్యారని కేంద్ర ఎన్సిఆర్బి చెబుతోంది. వారిలో సగం మంది మాత్రమే ఇంటికి వచ్చారు. మిగతా వారు ఏమయ్యారు..?. దానిపై కేంద్రం లోతుగా అధ్యయనం చేస్తున్నది. ఇల్లు అద్దెకు ఇవ్వాలంటే ఎన్నో రకాలుగా ఆలోచిస్తాం. మంగళగిరిలో పార్టీ కార్యాలయంలో పని చేసే యువకులకు ఇళ్లు ఇవ్వమని అక్కడ వారు చెప్పారు. అంతా జాగ్రత్తగా ఉంటాం.. ఇదంతా మన భద్రత కోసమే చేస్తాం. అటువంటిది పదిమంది వలంటీర్లు ఇంటింటికి తిరుగుతున్నారు. అది ప్రతీ ఇంటి డేటా కోసమే. వలంటీర్ల వ్యవస్థలో మహిళల ప్రాతినిత్యం తక్కువ ఉందనిపిస్తుంది. ఈ వ్యవస్థ ప్రతి ఇంటికి సంబంధించిన సమాచారాన్ని సూక్ష్మ స్థాయిలో సేకరించే పరిస్థితికి వెళ్లిపోయింది. వారు సేకరించే సమాచారం అంతా చాలా సున్నితమైన సమాచారం. ఆ సమాచారం అంతా ఏమవుతుంది.. ఎక్కడికి వెళుతుంది.. ఇది చాలా భయంకరమైన అంశం. అందరి వలంటీర్ల గురించి అనడం లేదు. ఇదంతా ప్రజల్ని నియంత్రించడానికే. ఇతర వ్యవస్థలు ఉన్నప్పుడు ఈ సమాంతర వ్యవస్థ ఎందుకు..?. వారు ప్రభుత్వ ఉద్యోగులు కాదు అని అధికారులు అంటున్నారు. మరి సేకరించిన డేటా అంతా ఏమవుతోంది..?. వలంటీర్లకు సంబంధించి కలెక్టర్లు, ఎస్పీల దగ్గర సమాచారం ఉండాలి. వాట్సాప్ గ్రూపుల ద్వారా వారిని కలెక్టర్లు, ఎస్పీలకు అనుసంధానం చేయాలి. అప్పుడే తప్పు చేసిన వారిపై చర్య తీసుకోవడం వీలవుతుంది' అని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఆదివారం నాడు పవన్ చేసిన వ్యాఖ్యలపైనే నానా రచ్చ జరుగుతుంటే.. తాజా వ్యాఖ్యలతో ఏపీలో పరిస్థితి ఎలా ఉంటుందో.. వైసీపీ నుంచి ఎలాంటి రియాక్షన్ వస్తుందో వేచి చూడాల్సిందే మరి.

# దేవినేని ఉమాసంఘీభావ పాదయాత్ర

**ఎన్టీఆర్ జిల్లా**

నారా లోకేష్ యువగళం 2000 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కొండపల్లి మున్సిపాలిటీలో తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమా సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు.

స్టేషన్ సెంటర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించి మున్సిపాలిటీలో పాదయాత్ర చేపట్టారు.


దేవినేని ఉమా మాట్లాడుతూ కుప్పంలో ప్రారంభం అయిన యువగళం పాదయాత్ర 153 రోజులుగా 53 నియోజకవర్గాల్లో పూర్తి చేసుకుని 2000 వేల కిలోమీటర్ల మైలురాయిని చేరుకొంది. రాయలసీమ లోని అన్ని జిల్లాల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టారు, నెల్లూరు లో ఉత్సాహంగా సాగుతుంది. 3 వేలకు పైగా అర్జీలు తీసుకుని, అన్ని సామాజిక వర్గాలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తు ముందుకు సాగుతోంది. బిసి, ఎస్సీ లో ఎస్టీ, మైనారిటీ, బ్రాహ్మణ అన్ని వర్గాల ప్రజల సమస్యల్ని తెలుసుకొని వారికి భరోసా ఇస్తున్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు అండగా నిలుస్తూ పార్టీ పరంగా వారికి భరోసా ఇస్తున్నారు. రేపు అధికారంలోకి వస్తే ఏం చేస్తామో అనే హామీ ఇస్తూ లోకేష్ బాబు ముందుకు సాగుతున్నారని అన్నారు.

రాష్ట్రంలో ఉన్న 1/3 నియోజకవర్గాల్లో లోకేష్ బాబు యువగళం పాదయాత్ర పూర్తయింది, పాదయాత్ర పూర్తి అయితే వైకాపా దుకాణం బంద్. భవిష్యత్తుకు గ్యారెంటీలో చంద్రబాబు నాయుడు ప్రతి ఒక్క వర్గానికి అండగా ఉండే విధంగా మేనిపెస్టో ప్రకటించారు. విజయదశమికి పూర్తి మేనిపెస్టో వస్తే వైకాపా బంగాళాఖాతంలో కలుస్తుందని అన్నారు.

## తిరుమల ఆంధ్రులది మాత్రమే కాదు.. యావత్తు భారతీయులది

**హిందువుల మనోభావాలు దెబ్బతింటే**

**ఊరుకునేది లేదు : రాజాసింగ్**



**హైదరాబాద్ జూలై 11**

హిందువుల మనోభావాలు దెబ్బతింటే.. సీఎం జగన్ కాలర్ పట్టుకుని నిలదీస్తామని తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ పేర్కొన్నారు. తిరుపతి తిరుమల ఆంధ్రులది మాత్రమే కాదని.. యావత్తు భారతీయులదని జగన్ గుర్తుంచుకోవాలని హితవు పలికారు. తిరుమలలో పురాతన మండపాన్ని కూల్చటమంటే హిందువుల మనోభావాలను దెబ్బతీయటమేనన్నారు. శ్రీకృష్ణదేవరాయలు నిర్మించిన మండపాన్ని కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. అడిగే వారు లేరన్నట్లు ఏపీ సీఎం జగన్ వ్యవహరిస్తున్నారన్నారు. పురాతన మండపానికి మరమ్మత్తులు చేయకుండా.. కూల్చటం తప్పని రాజాసింగ్ అన్నారు.

# కమీషన్లకు కక్కుర్తి పడి వ్యవసాయానికి 24 గంటల కరెంట్ స్లోగన్

**మూడెకరాల్లో వ్యవసాయం చేసే రైతుకు**

**మూడు గంటల పాటు విద్యుత్ చాలు**

**ఉచిత కరెంట్ పేరుతో కేసీఆర్ ప్రజలను మభ్య**

**పెడుతుండు: రేవంత్ రెడ్డి**

**జగదీష్ రెడ్డి పవర్ లేని మినిష్టర్.. ఆయన**

**గురించి తాను మాట్లాడను**

**24 గంటలు కరెంట్ ఇస్తున్నారని నిరూపిస్తే**

**రాజీనామా చేస్తా: కోమటిరెడ్డి**



**హైదరాబాద్ జూలై 11**

తెలంగాణ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్ గురించి తానా సభలో మాట్లాడిన మాటలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి. “తెలంగాణలో 95 శాతం రైతులు మూడెకరాల లోపు ఉన్న చిన్న, సన్నకారు రైతులు. ఒక ఎకరాకు నీళ్లు పారించాలంటే ఒక గంట చాలు. మూడెకరాల్లో వ్యవసాయం చేసే రైతుకు మూడు గంటల పాటు విద్యుత్ అందుబాటులో ఉంటే చాలు. టోటల్‌గా 8 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తే సరిపోతది. కేవలం విద్యుత్ సంస్థల దగ్గర కమిషన్లకు కక్కుర్తి పడి వ్యవసాయానికి 24 గంటల కరెంట్ అనే స్లోగన్ తీసుకొచ్చిండు. ఉచిత కరెంట్ పేరుతో కేసీఆర్ ప్రజలను మభ్య పెడుతుండు. ఇట్లాంటి ఉచితం అనేది అనుచితంగా వ్యవహరించొద్దు. దాన్ని మన స్వార్థానికి వాడుకోవద్దని చెప్పేసి ఉచిత కరెంట్ విషయంలో స్పష్టంగా చెబుతున్నం” అని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. అధికార బీఆర్ఎస్ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ట్విటర్‌లో ఎదురుదాడికి దిగింది. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మండిపడిన భారత రాష్ట్ర సమితి తెలంగాణ వ్యాప్తంగా ఈరోజు, రేపు నిరసనలకు పిలుపునిచ్చింది. మరోసారి తన రైతు వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ పార్టీ బయటపెట్టుకుందని, ఉచిత విద్యుత్ కార్యక్రమాన్ని రద్దు చేయాలన్న దుర్మార్గపు ఆలోచన కాంగ్రెస్ పార్టీదని బీఆర్ఎస్ ట్విటర్ వేదికగా మంత్రి కేటీఆర్ దుయ్యబట్టారు.

ఇదిలా ఉండగా.. బీఆర్ఎస్ నుంచే కాకుండా సొంత పార్టీ నేతల నుంచి కూడా రేవంత్ వ్యాఖ్యలపై అభ్యంతరాలు వ్యక్తమవడం గమనార్హం. రేవంత్ ఎప్పుడూ కంట్రోల్ తప్పడని, అలా ఎందుకు అనాల్సి వచ్చిందో అడుగుతానని కాంగ్రెస్ సీనియర్ నేత కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. తన వ్యాఖ్యలపై రేవంత్ క్లారిటీ ఇస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ ఓడిపోతుందని తెలిసి రేవంత్ వ్యాఖ్యలను అడ్వాంటేజ్ తీసుకొంటోందని, తెలంగాణ ప్రభుత్వం 24 గంటలు కరెంట్ ఇస్తున్నారని నిరూపిస్తే తాను రాజీనామా చేస్తానని కోమటిరెడ్డి సవాల్ విసిరారు. కేటీఆర్ తనతో వస్తే తెలంగాణలో కరెంట్ పరిస్థితి ఎలా ఉందో చూపిస్తానని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ కరెంట్ పాలసీ ఏ విధంగా ఉంటుందో అందరం చర్చించి, తమ మేనిఫెస్టోలో చెప్తామని కోమటిరెడ్డి తెలిపారు. పదిగంటలు కరెంట్ వస్తే అందులో పది సార్లు కరెంట్ పోతుందని ఎద్దేవా చేశారు. జగదీష్ రెడ్డి పవర్ లేని మినిష్టర్ అని, ఆయన గురించి తాను మాట్లాడనని కోమటిరెడ్డి చెప్పారు.

# బందును విజయవంతం చేయాలని

# పిలుపు నిచ్చిన విద్యార్థి సంఘాలు




**మహబూబాబాద్**

రేపటి పాఠశాలలు, ఇంటర్మీడియట్ కళాశాలల బందును జయప్రదం చేయాలని ఐక్య విద్యార్థి సంఘాలు పిలుపునివ్వడం జరిగింది. రేపటి బందును జయప్రదం కై నిర్వహించిన సన్నాహక సమావేశంలోపి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు నేతకాని రాకేష్, ఏ ఐ ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు బందు మహేందర్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా పి. మధు లు మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో విద్యారంగం పూర్తిగా విస్మరించబడుతుందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగంపై సవతి తల్లి ప్రేమను చూపిస్తుందని వారు విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలో ఇప్పటివరకు కూడా పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు విద్యార్థులకు పూర్తిస్థాయిలో పంపిణీ చేయకపోవడం శోచనీయమని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ కంటే తెలంగాణ ఏర్పడిన తర్వాత బడ్జెట్ కేటాయింపులో చాలా నిర్లక్ష్యంచేస్తుందని వారు విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలో, కాలేజీల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక, అధ్యాపకేతర పోస్టులు భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇటువంటి సమస్యలను పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా జరగబోవు రేపటి బందును విజయవంతం చేయాలని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ప్రభుత్వ మరియు ప్రైవేటు కళాశాల యాజమాన్యాలకు విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి అమీర్, నాయకులు అజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ వాలంటీర్లకు తక్షణమే క్షమాపణ చెప్పాలి

**పత్తికొండ**



ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న వాలంటీర్ వ్యవస్థపై విమర్శలు చేసిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వాలంటీర్లకు తక్షణమే క్షమాపణ చెప్పాలి వాలంటరీల హక్కుల సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు హత్తిబెళగల్ ఇమ్రాన్, సచివాలయం కన్వీనర్ బళ్లారి మోహన్ కృష్ణ, డిమాండ్ చేశారు. పత్తికొండ పట్టణంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి నాలుగు స్తంభాల కూడలి వరకు భారీ రాలిన నిర్వహించి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దిష్టి బొమ్మను దహనం చేసి అనంతరం వారుమాట్లాడుతూ రాష్ట్రంలో వాలంటీర్ వ్యవస్థ పై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ వ్యవస్థను ప్రజలకు చేరువ చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వాలంటీర్ వ్యవస్థను విజయవంతంగా అమలు చేస్తున్నారని ఆయన వివరించారు. రాష్ట్రంలో రాజకీయాలకు అతీతంగా పనిచేస్తున్న వాలంటీర్ వ్యవస్థ పై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఒక సామాజిక వర్గాన్ని దృష్టిలో పెట్టుకొని విమర్శలు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్య దేశంలో ఎవరు పార్టీ విధానాలను వారు చెప్పుకునే హక్కు ఉందని, అయితే ఇతర పార్టీల విధాన పై విమర్శలు చేయడం ఎంత మాత్రం సహే తుకం కాదని ఆయన వివరించారు. పవన్ కళ్యాణ్ సినీ నటుడు అయితే కావచ్చు అని, అయితే ప్రభుత్వంలో పనిచేస్తున్న వాలంటరీ వ్యవస్థపై తనకు ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం ఎంత మాత్రం తగదు అన్నారు. వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పథకాల నేరుగా ప్రజలకు అందిస్తున్న విషయాన్ని మరువద్దని సూచించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వాలంటీర్ వ్యవస్థ పై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్ వాలంటీర్ వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పేంతవరకు వాలంటీర్లు తమ ఆందోళన కొనసాగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ మండల లోని వాలంటీర్లు రెహానా,ఆదిలక్ష్మి సరోజ, వాసిం అక్రమ,పాండు,వీరంజి, తిమ్మప్ప,బాషా మరియు నాయకులు ఎంపీపీ నారాయణదాసు, శ్రీకాంత్ రెడ్డి, హోసూరు మోహన్ కృష్ణ, బానగాని శీను, పాల్గొన్నారు

# సంఘీభావ పాదయాత్ర చేపట్టిన తెలుగు తమ్ముళ్లు

**పత్తికొండ**



నేటితో 2000 కిలోమీటర్లు రోజులు పూర్తి చేసుకున్నందుకు. ఈ సందర్భంగా తెలుగు తమ్ముళ్లలో ఉత్సాహం ఉరకలేస్తోంది. పాదయాత్రకు సంఘీభావంగా మేము సైతం అంటూ టీడీపీ నేతలు, కార్యకర్తలు పాదయాత్ర చేపట్టారు. పత్తికొండ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ కెయి శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు మనోహర్ చౌదరి ఆధ్వర్యంలో తుగ్గలి మండలం రాతన గ్రామం నుండి పత్తికొండ పట్టణం మార్కెట్ యార్డ్ దగ్గర గల ఎన్టీఆర్ సర్కిల్ వరకు దాదాపుగా 5 కీ.మీ మేర సంఘీభావ పాదయాత్ర చేపట్టిన పత్తికొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ నాయకులు, పార్లమెంట్ కమిటీ నాయకులు, నియోజకవర్గ కమిటీ నాయకులు,మండల కమిటీ నాయకులు, వివిధ అనుబంధ కమిటీ నాయకులు, మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# ‘లియో’ షూటింగ్ పూర్తి

దళపతి విజయ్, లోకేష్ కనగరాజ్ ల క్రేజీ ప్రాజెక్ట్ ‘లియో’ కోసం దేశవ్యాప్తంగా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇటివలే విడుదలైన ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది. ఈ రోజుతో ‘లియో’ షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా హీరో విజయ్, దర్శకుడు లోకేష్ కనగరాజ్ కలిసి దిగిన స్టిల్స్ ని విడుదల చేశారు మేకర్స్. 7 స్క్రీన్ స్టూడియోపై ఎస్ ఎస్ లలిత్ కుమార్ నిర్మిస్తుండగా, జగదీష్ పళనిసామి సహనిర్మాత గా వ్యవహరిస్తున్న ఈ చిత్రంలో భారీ తారాగణం కనిపించనుంది. విజయ్ సరసన త్రిష కృష్ణన్ కథానాయికగా నటిస్తుండగా, సంజయ్ దత్, ప్రియా ఆనంద్, అర్జున్ సర్జా, గౌతమ్ మీనన్, మిస్కిన్, మన్సూర్ అలీఖాన్, మాథ్యూ థామస్, శాండీ మాస్టర్ తదితరులు ఇతర ప్రముఖ తారాగణం.రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం సమకూరుస్తుండగా, మనోజ్ పరమహంస సినిమాటోగ్రఫీ



అందిస్తున్నారు. ఫిలోమిన్ రాజ్ ఎడిటర్, ఎన్. సతీస్ కుమార్ ఆర్ట్ డైరెక్టర్. రామ్‌కుమార్ బాలసుబ్రమణియన్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.అక్టోబర్ 19న లియో విడుదలకు ప్లాన్ చేస్తున్నారు.

తారాగణం: విజయ్, త్రిష కృష్ణన్, సంజయ్ దత్, ప్రియా ఆనంద్, అర్జున్ సర్జా, గౌతమ్ మీనన్, మిస్కిన్, మన్సూర్ అలీ ఖాన్, మాథ్యూ థామస్, శాండీ మాస్టర్

# హిడింబ సెన్సార్ పూర్తి- జూలై 20న విడుదల



సినిమాని సర్టిఫై చేయడానికి సెన్సార్ అధికారుల నుంచి అభ్యంతరాలు రావడానికి రకరకాల కారణాలు వుంటాయి. ‘హిడింబ’ సినిమా విషయానికి వస్తే మొదట సెన్సార్ అధికారుల నుంచి క్లియరెన్స్ పొందింది, ఐతే కొన్ని ఇంటెన్స్ యాక్షన్ సన్నివేశాలు అభ్యంతరకరంగా ఉన్నాయని వారు భావించారు. తర్వాత రివ్యూ కమిటీ ద్వారా సినిమా రీ-సెన్సార్ చేసి ఆమోదం పొందింది.

’హిడింబ’ అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొని జూలై 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పుడు రెట్టింపు ఉత్సాహంతో సినిమాను ప్రమోట్ చేయనున్నారు మేకర్స్. “ఇండియన్ సినిమాల్లో ఇంతకు ముందెన్నడూ చెప్పని కథ ఌ ఇంతకు ముందేవరూ టచ్ చేయని జానర్ “అని రిలీజ్ డేట్ పోస్టర్‌లో ఉంది. నిజానికి, థియేట్రికల్ ట్రైలర్ కూడా అదే సూచించింది. యూనిక్ కథతో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని థ్రిల్ ని ఇచ్చే విధంగా ఈ చిత్రాన్ని మలిచారు దర్శకుడు అనీల్ కన్నెగంటి.

౦ఐ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై అనిల్ సుంకర సమర్పణలో ూ౦ఐ ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి శ్రీ విఘ్నేష్ కార్తీక్ సినిమాస్ (ూ౦ఐ సినిమాస్) పతాకంపై గంగపట్నం శ్రీధర్ నిర్మిస్తున్నారు. నందితా శ్వేత, అశ్విన్ కి జోడి గా నటిస్తున్నారు. బి రాజశేఖర్ సినిమాటోగ్రాఫర్ కాగా, వికాస్ బాడిసా సంగీతం సమకూరుస్తున్నారు.

# నిన్ను చేరే తరుణం




గీతా సుబ్రమణ్యం వెబ్ సిరీస్‌లో “సుబ్బు”పాత్రలో ఆకట్టుకున్న మనోజ్ కృష్ణ తన్నీరు తన తాజా చిత్రం “నిన్ను చేరే తరుణం”తో తెరపైకి వచ్చారు. ఇది ఆహాలో 50 లక్షల నిమిషాలతో విజయవంతంగా రన్ అవుతుంది. ప్రేక్షకులందరినీ ఆకట్టుకునే ప్రేమకథగా అలరిస్తోంది.

జూన్ 28న విడుదలైన ట్రైలర్ రాధ, కృష్ణల అందమైన ప్రేమకథ ప్రపంచాన్ని పరిచయం చేసింది. తన బ్లైండ్ నెస్ ని దాచిపెట్టిన రాధ, కృష్ణ తో గాఢంగా ప్రేమలో పడతాడు. కృష్ణ, రాధని నమ్ముతుంది. కృష్ణ, రాధను నమ్మడం, రాధ తన బ్లైండ్ నెస్ ని దాచుకోవడానికి చేసే ప్రయత్నాలు, తన సీక్రెట్ ఎప్పుడు తెలుస్తోందని భయపడటం.. ఇవన్నీ మంచి రొమాంటిక్ కామెడీ చూస్తున్న అనుభూతిని కలిస్తాయి. మరి రాధ రహస్యం కృష్ణకి తెలిసిందా? రాధ పై కృష్ణ పెట్టుకున్న నమ్మకం పోయిందా ? నమ్మకం పోయినప్పుడు ప్రేమ గెలుస్తుందా? అనేది తెలియాలంటే ఈ రొమాంటిక్ కామెడీ ని చూసి తీరాల్సిందే. నిన్ను చేరే తరుణం.. వాచ్ ఓన్లీ ఆన్ ఆహా.

# భోళా శంకర్’ నుంచి గ్రాండ్ సెలబ్రేషన్ సాంగ్ జామ్ జామ్ జజ్జనక విడుదల



మెగాస్టార్ చిరంజీవి మెగా యాక్షన్ ఎంటర్‌టైనర్ ‘భోళా శంకర్’ నుంచి ఒక పాట చిత్రీకరణ జరుగుతుండా ఒక వీడియోను లీక్ చేసారు మెగాస్టార్. ఆ పాట మేకింగ్‌లోని గ్రాండ్‌నెస్ చూసి అభిమానులు థ్రిల్ అయ్యారు. స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్ ప్రతి విషయంలోనూ చాలా జాగ్రత్తలు తీసుకుంటూ రామబ్రహ్మం సుంకర భారీ కాన్వాస్‌లో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈరోజు, మేకర్స్ జామ్ జామ్ జజ్జనక పాటను విడుదల చేశారు. ఇది భోళా శంకర్ గ్రాండ్ సెలబ్రేషన్ సాంగ్. మహతి స్వర సాగర్ పార్టీ, సెలబ్రేషన్ వైబ్‌లను కలిగి ఉన్న పాటని స్వరపరిచారు. అనురాగ్ కులకర్ణి, మంగ్లీ అద్భుతంగా ఆలాపించారు. కాసర్ల శ్యామ్ మాస్ ని ఆకట్టుకునే లిరిక్స్ అందించారు. మధ్యలో పాపులర్ ఫోక్ నెంబర్ నర్సపల్లెని మిక్స్ చేయడంతో పార్టీ వైబ్ మరొక స్థాయికి వెళ్ళింది. చిరంజీవి డాన్స్ మూమెంట్స్ మెస్మరైజింగా వున్నాయి. పాటలో లైవ్లీగా కనిపించారు మెగాస్టార్. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ అందించిన ఈ పాటలో చిరంజీవితో పాటు తమన్నా భాటియా, కీర్తి సురేష్, సుశాంత్ అలరించారు. సంగీత్, ఇతర వేడుకలకు ఈ పాట ఫస్ట్ ఛాయిస్ గా నిలవనుంది.అనిల్ సుంకర ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. డడ్లీ డీవోపీగా పని చేస్తున్నారు. సత్యానంద్ కథ పర్యవేక్షణ చేయగా తిరుపతి మామిడాల డైలాగ్స్ అందిస్తున్నారు. మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటర్ గా, ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్ గా పని చేస్తున్నారు. కిషోర్ గరికిపాటి ఎగ్జిక్యూటివ్ నిర్మాత.భోళా శంకర్ ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

తారాగణం: చిరంజీవి, తమన్నా, కీర్తి సురేష్, సుశాంత్, రఘు బాబు, మురళీ శర్మ, రవిశంకర్, వెన్నెల కిషోర్, తులసి, సురేఖా వాణి, శ్రీ ముఖి, హైపర్ ఆది, వైవా హర్ష, ప్రదీప్, అనీ, బిత్తిరి సత్తి, సత్య, గెటప్ శ్రీను, వేణు టిల్లు, తాగుబోతు రమేష్, రష్మీ గౌతమ్, ఉత్తేజ్, వీర్, షావర్ అలీ ఌ తరుణ్ అరోరా

Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950